


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 56 | కర్నూలు | శుక్రవారం ఏప్రిల్ 03 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## అమరావతికి చట్టబద్దతకు థాంక్స్

### ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ,ఏప్రిల్2(శ్రీచక్ర) అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు .లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## అమరావతికి ఆమోదముద్ర

### రాజ్యసభలోనూ ఏకగ్రీవం
### బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం
### రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్2(శ్రీచక్ర) :ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ‘ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు‘కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్‌సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. ‘జై అమరావతి‘ నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది.



## అమరావతికి చట్టబద్దత దక్కడం అభినందనీయం

### ఈ విజయం రాజధాని రైతులదే అన్న చంద్రబాబు
### ఎక్స్ వేదికగా స్పందించిన సిఎం




అమరావతి,ఏప్రిల్2((శ్రీచక్ర) : పార్లమెంట్ ఉభయ సభల్లో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై తన ఎక్స్ ఖాతా వేదికగా గురువారం సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ విజయం అమరావతి రైతులకు అంకితం ఇస్తున్నట్లు టీడీపీ జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. రాజధాని కోసం వారు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావు లేదన్నారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకం అని ఆయన అభివర్ణించారు. ఈ బిల్లు ద్వారా ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని.. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికి గర్వకారణమని ఏపీ సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రతీ అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారన్నారు. 2015లో రాజధానికి శంకుస్థాపన.. 2025లో పునర్నిర్మాణం... ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేసుకున్నారు. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు హోంశాఖ మంత్రి అమిత్ షా పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని సీఎం చంద్రబాబు వివరించారు. వీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని ఆయన చమత్కరించారు. దేశానికే అద్వితీయమైన భవిష్యత్ నగరంగా అమరావతి నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అమరావతి విజయం రైతులదే

### అధికారంలోకి రాగానే నాలుక మడతేసిన జగన్
### మూడు రాజధానులంటూ రైతులకు హింసలు
### మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్

న్యూఢిల్లీ,ఏప్రిల్2(శ్రీచక్ర) :ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకున్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామని, 2014లో వైకాపా సహా అన్ని పార్టీలు దీనికి అంగీకరించాయన్నారు. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయం కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే అని లోకేశ్ అన్నారు.

## అమరావతే ఏకైక రాజధాని.. సంబరాలు జరపండి: మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి, ఏప్రిల్ 2:(శ్రీచక్ర) జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నేతలతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు నేడు రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందనుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా జనసేన శ్రేణులంతా పండగ వాతావరణంలో సంబరాలు జరపాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి



పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఇంట్లో, జనసేన కార్యాలయాల్లో దీపాలు వెలిగించాలని సూచించారు. దీపాలు వెలిగించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలన్నారు.రాజధాని కోసం జరిగిన పోరాటంలో అమరావతి రైతులు, మహిళలకు జనసేన పార్టీ, పవన్ కల్యాణ్ ఏ విధంగా అండగా నిలబడ్డారన్న విషయం ప్రజలకు వివరించాలని మంత్రి సూచనలు చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ఆంధ్రప్రదేశ్ పునర్వి భజన చట్టం సవరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదిం పజేయడంలో పవన్ చేసిన కృషిని ప్రజలకు తెలియజేయా లన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒకే ఒక రాజధాని ఉంటుందని.ే అని ఆనాడు పవన్ కల్యాణ్ మాట ఇచ్చారని గుర్తుచేశారు.

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం


### కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే
### అమరావతి బిల్లుపై పవన్ హర్షం



అమరావతి,ఏప్రిల్2(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నెళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు’. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి’ అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది.

## రాజధాని అమరావతిని వ్యతిరేకించిన ఏకైక పార్టీ వైసీపీ: సీఎం చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 02(శ్రీచక్ర) : రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. చరిత్ర ఉన్నంత వరకు అమరావతి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026 ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఈ నేపథ్యంలో గురువారం రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయునిపాలెం గ్రామంలో సంబరాలు జరిగాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాజధానిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మూడు ముక్కలాట ఆడారని మండిపడ్డారు.ఆ కుట్రలు దాటుకుని అమరావతిని సాధించుకున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం అమరావతి అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశంలోని అన్ని పార్టీలు.. ఈ బిల్లుకు మద్దతు తెలిపాయని వివరించారు. బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఏపీ ప్రజల తరఫున ప్రధాని మోదీకి ధన్యవాదాలు సీఎం చంద్రబాబు తెలిపారు.రాజధాని అమరావతిని వ్యతిరేకించిన ఏకైక పార్టీ వైసీపీ అని సీఎం చంద్రబాబు చెప్పారు.



# సంపాదకీయం

## ఆమె ఆస్తి - ఆమె ఇష్టం

ఆధునిక సమాజంలో మహిళా సాధికారతకు అసలైన అర్థం ఆమె ఆర్థిక స్వాతంత్ర్యం. భారతీయ సమాజంలో వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, రెండు కుటుంబాల ఆర్థిక ప్రయాణం కూడా. నేటి ఆధునిక కాలంలో చాలా వరకు భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తున్నారు. ఉమ్మడి లక్ష్యాల కోసం కలిసి ఆస్తులు కొంటున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ బంధం విడాకుల వరకు వెళ్తే.. మరి వారు ఇద్దరూ కలిసి కొనుగోలు చేసిన ఆస్తి ఎవరిది? అనే ప్రశ్న వివాదంగా మారుతోంది. ఇటీవల '1 ఫైనాన్స్' నిర్వహించిన అధ్యయనం ప్రకారం, విడాకులు తీసుకున్న వారిలో 67 శాతం మంది తాము విడిపోకముందే తీవ్రమైన ఆర్థిక విభేదాలు ఎదుర్కొన్నట్లు తేలింది. అంతేకాకుండా, 43 శాతం కేసుల్లో విడాకులకు ప్రధాన కారణం ఆర్థిక సమస్యలే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో వైవాహిక ఆస్తుల యాజమాన్యంపై చట్టం ఏం చెబుతోంది? ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన కీలక తీర్పు ప్రాధాన్యత ఏమిటి? అనే అంశాలను చూద్దాం. టైటిల్ డీడ్ వర్సెస్ కంట్రిబ్యూషన్: చట్టం ఏం చెబుతోంది? 1955 హిందూ వివాహ చట్టం ప్రకారం, ఆస్తి ఎవరి పేరు మీద ఉంటే వారే యజమాని అనేది ప్రాథమిక సూత్రం. కేవలం పెళ్లి చేసుకున్నంత మాత్రాన భర్త ఆస్తిలో భార్యకు లేదా భార్య ఆస్తిలో భర్తకు సగం వాటా దానంతట అదే రాదు. ఇటీవల అమిష్ అగర్వాలా కేసులో తెలంగాణ హైకోర్టు ఒక స్పష్టమైన తీర్పునిచ్చింది. భర్త పేరు మీద ఉన్న నివాస ఆస్తిలో తనకూ వాటా కావాలని భార్య కోరగా కోర్టు దాన్ని తోసిపుచ్చింది. 'వివాహం జరిగినంత మాత్రాన స్థిరాస్తిపై ఉమ్మడి యాజమాన్యం ఏర్పడదు' అని కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి కొనుగోలులో తమ ఆర్థిక భాగస్వామ్యం ఉందనడానికి బ్యాంకు స్టేట్‌మెంట్లు వంటి పక్కా ఆధారాలు చూపాలని న్యాయస్థానం పేర్కొంది. వినీతా సక్సేనా కేసు మినహాయింపు. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో దీనిపై విభిన్నంగా స్పందించింది. వినీతా సక్సేనా వర్సెస్ పంకజ్ పండిట్ (2006) కేసులో ఆస్తి భర్త పేరు మీద ఉన్నప్పటికీ భార్యకు అనుకూలంగా తీర్పు వచ్చింది. గృహిణిగా ఆమె అందించిన సేవలు, ఇంటి నిర్వహణలో ఆమె పడిన శ్రమను 'పరోక్ష సహకారం'గా గుర్తించి హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 27 కింద ఆమెకు హక్కు కల్పించింది. నేటికీ చాలామందిలో ఆస్తి విషయంలో కొన్ని తప్పుడు అవగాహనలు ఉన్నాయి. 1 ఫైనాన్స్‌లో విల్, ఎస్టేట్ ప్లానింగ్ హెడ్ శ్రద్ధా నీలేశ్వర్ కొన్ని కీలక విషయాలను వివరించారు. తాను తెలిపిన వివరాలు కింది విధంగా ఉన్నాయి. పెళ్లయ్యాక కొన్న ఆస్తిలో భాగస్వామికి ఆటోమేటిక్‌గా 50% వాటా రాదు. 'షమీమా ఫరూకీ వర్సెస్ షాహిద్ ఖాన్ (2015)' కేసు ప్రకారం, ఆస్తిలో నివసించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప, పూర్తి యాజమాన్య హక్కులు ఉండవు. చాలామంది పన్ను ఆదా కోసం ఒకరి పేరు మీదనే ఆస్తులు కొంటారు, కానీ విడాకుల సమయంలో ఇది రెండో వ్యక్తికి చట్టపరమైన ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రస్తుతం 42 శాతం మంది పురుషులు తమ సంపాదనలో సగటున 38 శాతాన్ని భరణం లేదా వివాహ సంబంధిత రుణాలకే వెచ్చిస్తున్నారు. ఇది ఆర్థిక ప్రణాళికలో రికార్డుల ప్రాధాన్యతను చెబుతోంది. నిపుణుల సూచనలు. భవిష్యత్తులో ఆస్తి తగాదాలు తప్పించుకోవడానికి కొనుగోలు సమయంలోనే భార్యాభర్తలిద్దరి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించాలి. దీనివల్ల సెక్షన్ 80సీ, సెక్షన్ 24(ఎ) కింద ఇద్దరూ పన్ను మినహాయింపు పొందవచ్చు. డౌన్ పేమెంట్స్ లేదా ఈఎంఐలు చెల్లించినప్పుడు ఆ లావాదేవీల రికార్డులను, బ్యాంక్ స్టేట్‌మెంట్లను భద్రపరుచుకోవాలి. ఆస్తిలో ఎవరి వాటా ఎంతో దస్తావేజుల్లోనే పేర్కొనడం ఉత్తమం. వివాహం అనేది నమ్మకంతో కూడిన బంధం అయినప్పటికీ, ఆర్థిక విషయాల్లో పారదర్శకత ఉండటం నేటి కాలంలో అత్యవసరం. చట్టపరమైన చిక్కులు రాకముందే మేల్కొని ఆస్తులకు సంబంధించిన సరైన పత్రాలను సిద్ధం చేసుకోవడం ఇరు పక్షాలకు శ్రేయస్కరం. తాజాగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పు ఈ విషయాన్ని మరోసారి ఘంటాపథంగా నొక్కి చెప్పింది. "భార్యకు పుట్టింటి నుండి వచ్చిన ఆస్తిపై భర్తకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కు ఉండదు" అని స్పష్టం చేస్తూ, మహిళల ఆత్మగౌరవానికి మరియు ఆస్తి హక్కులకు న్యాయస్థానం ఒక గట్టి రక్షణ కవచాన్ని నిర్మించింది. ఈ కేసులో హైకోర్టు ధర్మాసనం అత్యంత కీలకమైన అంశాలను ప్రస్తావించింది. మహిళలు తమ పుట్టింటి (తల్లిదండ్రుల) నుండి వారసత్వంగా పొందిన ఆస్తిపై పూర్తి నియంత్రణ కలిగి ఉంటారని తేల్చి చెప్పింది. ఆ ఆస్తిని ఎవరికి ఇవ్వాలి? ఎప్పుడు అమ్మాలి? ఎవరికి బహుమతిగా ఇవ్వాలి? అనే నిర్ణయం కేవలం ఆ మహిళదే. ఈ ప్రక్రియలో భర్త అనుమతి గానీ, సమ్మతి గానీ అవసరం లేదు. వివాహం జరిగినంత మాత్రాన భార్య ఆస్తిపై భర్తకు సహజసిద్ధమైన హక్కులు లభించవు. హిందూ వారసత్వ సవరణ చట్టంలోని సెక్షన్ 15(2)(జీ) ప్రకారం, ఒక మహిళకు ఆమె పుట్టింటి నుండి వచ్చిన ఆస్తి, ఆమెకు సంతానం లేని పక్షంలో తిరిగి ఆమె తండ్రి వంశానికే చెందాలి తప్ప అత్తగారింటికి కాదు. ఈ వివాదం ఒక ఆసక్తికరమైన మలుపు నుండి మొదలైంది. ఒక మహిళ తనకు తన తల్లిదండ్రుల నుండి వచ్చిన ఆస్తిని తన మనవరాలికి ఇష్టపూర్వకంగా రాసిచ్చింది. అయితే, "భార్య ఆస్తిలో భర్తగా నాకు వాటా ఉండాలి" అంటూ ఆమె భర్త కోర్టు మెట్లు ఎక్కారు. భార్య ఆస్తిపై భర్తకు హక్కు ఉంటుందనే పాతకాలపు ఆలోచనా ధోరణిని హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఆస్తి ఏ మూలాల నుండి వచ్చిందో, ఆ వంశ గౌరవాన్ని కాపాడటమే చట్టం ఉద్దేశమని కోర్టు స్పష్టం చేసిందిఈ తీర్పు కేవలం ఒక చట్టపరమైన నిర్ణయం మాత్రమే కాదు, ఇది మహిళల 'ఆర్థిక సార్వభౌమాధికారం' పై వేసిన ముద్ర."మహిళ కేవలం ఇంటిని నడిపే గృహిణి మాత్రమే కాదు.. తన ఆస్తిని పాలించే రాణి కూడా!" పుట్టింటి ఆస్తిని భర్త పేరు మీద మార్చాలని ఒత్తిడి చేసే వారికి ఈ తీర్పు ఒక హెచ్చరిక.

## xఅహోబిలం పారువేట ఉత్సవంకు యూనెస్కో గుర్తింపు కోసం పార్లమెంట్ లో గళం విప్పిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




న్యూ ఢిల్లీ, ఏప్రిల్, 02(శ్రీచక్ర): భారత పార్లమెంట్ లో అహోబిలం పారువేట ఉత్సవానికి యునెస్కో వారసత్వ గుర్తింపు కోసం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వంకు గురువారం గురువారం విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం, నల్లమల కొండలలోని అహోబిలం ఆలయంఉందని, శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి అంకితం చేయబడిన అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటి అహోబిలం అని, నరసింహస్వామి తన ఉగ్రరూపంతో అవతరించిన ప్రదేశంగా అహోబిలంను పూజిస్తారని, ప్రహ్లాదుడిని రక్షించి, చెడును సంహరించడానికి. నవ నరసింహ అని పిలువబడే నరసింహుని తొమ్మిది రూపాలతో కూడిన ఈ అహోబిలం ఆలయం భక్తి, ధైర్యం, దైవ కృపకు ప్రతీకగా నిలుస్తుందని, అహోబిలంలోని అటవీ సమీప ప్రాంతంలో ఉన్న 33 గ్రామాలలో 40 రోజుల పాటు 'పారువేట ఉత్సవం' అనే ఒక ప్రత్యేకమైన పండుగను జరుపుకుంటారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆరు శతాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈ పారువేట ఉత్సవ పండుగ, విశ్వాసం, భక్తి, సామాజిక, మత సామరస్యానికి ఒక విశిష్ట ఉదాహరణ అని, భక్తులను ఆశీర్వదించడానికి మహా అవతార్ నరసింహ విగ్రహాన్ని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి ఊరేగిస్తారని, చెంచు గిరిజన సమాజానికి ఆ దేవుడితో ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక అనుబంధం ఉందని. ఎందుకంటే, రాక్షస రాజు హిరణ్యకశిపుడిని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించిన తరువాత, ఆ దేవుడు చెంచు లక్ష్మిని వివాహం చేసుకున్నాడని నమ్ముతారన్నారు. మహా అవతార్ నరసింహ కథ గొప్ప భక్తితో నిండిన కథ. ప్రతి తల్లి తన బిడ్డ పరమేశ్వరుని పట్ల భక్తిగల భక్త ప్రహ్లాదునిలా ఉండాలని కోరుకుంటుందని, పారువేట ఉత్సవం దాని విశిష్టత కారణంగా ఒక సజీవ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని. ఆరు శతాబ్దాలకు పైగా వారసత్వంగా వస్తున్న ఈ జ్ఞానం, నైపుణ్యం యునెస్కో వారి మానవజాతి అమూర్త సాంస్కృతిక వారసత్వంగా గుర్తింపు పొందడానికి అర్హమైనదని, ఇది మౌఖిక సంప్రదాయాలను, ఆలయ ఆచారాలను, సామూహిక భాగస్వామ్యాన్ని తరతరాలుగా విశ్వాసం సంక్రమించడాన్ని పరిరక్షిస్తుందని. అడ్డంకులను తొలగించి, సామూహిక గుర్తింపును బలోపేతం చేయడం ద్వారా సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందని. శతాబ్దాల నాటి ఈ ఆచారం సమాజానికి భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని. దీనిని ప్రపంచ స్థాయిలో గుర్తించడం ద్వారా ఈ ప్రాచీన సంప్రదాయాన్ని పరిరక్షించడమే కాకుండా, శాంతి, భక్తి, ఐక్యతను ప్రేరేపిస్తూనే ఉన్న భారతదేశపు సజీవ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కూడా మనం గౌరవించినట్లు అవుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు. అహోబిలం పారువేట ఉత్సవానికి యునెస్కో సాంస్కృతిక వారసత్వ హోదాను సిఫార్సు చేయాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో విన్నవించారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి

### బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా




కర్నూలు , ఏప్రిల్ 2 (శ్రీచక్ర): దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని మరియు పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం పెద్ద పేట గ్రామంలో జరిగిన సంఘటనలో భాగంగా 42 మంది దళిత క్రైస్తవులపై కేసును ఎత్తివేయాలని కలెక్టర్ కార్యాలయం ముందుగురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు నిరాకరించడం అనేది తీవ్ర అన్యాయం అని బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. భారతదేశంలో అమలులో ఉన్న రాజ్యాంగంలో (షెడ్యూల్డ్ క్యాస్ట్) ఆర్డర్, 1950 కారణంగా క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎా హోదా నిరాకరించబడటం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని పార్టీ అభిప్రాయపడింది. మతం మారినా దళితులపై సామాజిక వివక్ష మారడం లేదని, ఈ విషయాన్ని రంగనాథ మిశ్రా కమిషన్ కూడా స్పష్టంగా సూచించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో, దళిత క్రైస్తవులకు వెంటనే ఎా హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే, పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గము ఆకివీడు మండలము పెద్దపేట గ్రామంలో జరిగిన ఘటనను పార్టీ తీవ్రంగా ఖండించింది. శ్రీరామ నవమి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు గారు బొంతలమ్మ దేవాలయానికి వెళ్లి అక్కడ శ్రీరాముని దేవాలయం నిర్మిస్తామని చెప్పి, అక్కడి దళిత క్రైస్తవులతో గొడవకు దిగడం తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొంది. ఈ ఘటనలో బాధితులైన దళిత క్రైస్తవులపైనే కేసులు నమోదు చేయడం అన్యాయం అని, వెంటనే ఆ కేసులను ఉపసంహరించుకోవాలని, అసలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి మరియు బొంతేలం దేవాలయం గొడవలో 42 మంది దళిత క్రైస్తవుల పైన నమోదు చేసిన కేసును ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కి మెమొరెండం ఇచ్చే కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్చార్జ్ గాడి అరుణ్ కుమార్, కర్నూలు జిల్లా సలహాదారు సుంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, కర్నూలు జిల్లా సిటీ కన్వీనర్ సాధిక్ భాష, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు భాష అమిలీవాలా ఫయాజ్ భాష, కర్నూల్ నియోజకవర్గం అధ్యక్షులు మధుకర్, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ నాగన్న, జిల్లా బిఎస్ఎఫ్ నాయకులు హనుమన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గం ట్రెజరర్, వీరేష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమన్నీ విజయవంతం చేశారు.

## కఠోర సాధన తోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు - సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్



కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 2 (శ్రీచక్ర) : క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడల్లో కఠోర సాధన చేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం గార్గేయపురం నగర వనం వద్ద ఉన్న చెరువులో కర్నూలు జిల్లా స్థాయి శాప్ లీగ్ వాటర్ స్పోర్ట్స్ పోటీలను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్ గుప్తా తో కలిసి ఆయన జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాను రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచిందన్నారు. క్రమశిక్షణతో ప్రతి రోజు అంకితభావంతో సాధన చేస్తే మంచి ఫలితాలు సిద్ధిస్తారన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు శాప్ ఆధ్వర్యంలో లీగ్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 11 నుంచి 12 వరకు ఎన్టీఆర్ జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి శాప్ వాటర్ స్పోర్ట్స్ లీగ్ పోటీలలో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్ గుప్తా మాట్లాడుతూ పోటీలకు సంబంధించి టెక్నికల్ సపోర్ట్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ ఫెన్సింగ్ శిక్షకుడు మహేశ్వరరావు, రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డాక్టర్ రుద్ర రెడ్డి, వాటర్ స్పోర్ట్స్ కోచ్ చంద్రశేఖర్, జిల్లా వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు గంగాధర్, బోల్ట్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి మాస్టర్స్ క్రీడల్లో కర్నూలు పోలీసు క్రీడాకారులు ప్రతిభ



కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 2(శ్రీచక్ర): గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మార్చి 30, 31 తేదిలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాప్ లీగ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడలలో 35 నుండి 45 ఏళ్ళ వయస్సు విభాగంలో జిల్లా పోలీసు శాఖకు చెందిన ఆర్ ఎస్సై పి.ఆర్ మహేశ్వరరెడ్డి,కానిస్టేబుల్‌శివకుమార్ పతకాలు సాధించారు. గురువారంజిల్లాపోలీసు కార్యాలయంలో విజేతలైన పోలీసు క్రీడాకారులు ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ పతకాలు సాధించిన ఆర్ఎస్సై, కానిస్టేబుల్ ను పతకాలు, శాలువతో సన్మానించి అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులలో ఒత్తిడితోఉంటూక్రీడలలోకూడా రాణించడం గర్వకారణమ న్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించాలని జిల్లా పోలీసు శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జావేద్, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాండురంగారెడ్డి, సెక్రటరీ రవికుమార్ పాల్గొన్నారు

## కన్నుల పండుగగా రథోత్సవం.



జూపాడు బంగ్లా: మార్చి :2: (శ్రీ చక్ర ) మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో వెలసిన శ్రీరంగనాధుని స్వామి రథోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది . ఈ రథోత్సవానికి ముఖ్యఅతిథిగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు రథోత్సవము తిలకించేందుకు బారులు తీరి రథోత్సవం వెంట గోవింద నామాలు తో పురవీధుల్లో మారుమ్రోగాయి. దేవాదాయ శాఖ ,ఆలయ కమిటీ దేవాదాయ శాఖ ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, దేవా సహాయం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక బిల్లు చట్ట బద్దత అమలు,



ఎమ్మిగనూర్, ఏప్రిల్,2 (శ్రీ చక్ర): అమరావతికి కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవోను పార్లమెంటులో ప్రవేశపెట్టినందుకు ఎమ్మిగనూరులో ఘనంగా క్షేత్రస్థాయి వేడుకలు అంబరాన్ని అంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంట్ వేదికగా చట్టబద్ధత లభించడం 5 కోట్ల ఆంధ్రుల కల నెరవేరిన చారిత్రాత్మక ఘట్టంగా ఎమ్మిగనూరులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజధాని నిర్మాణం కోసం భూములు సమర్పించిన రైతుల మహా త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తూ ఈ విజయాన్ని ఊరూరా పండుగలా జరుపుకు న్నారు. అమరావతిని కేంద్రంగా చేసుకుని రాష్ట్రంలోని 26 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతి గడపకు చేర్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షల అనుగుణంగా రాష్ట్ర టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుంచి జాతీయ జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ మాచాని సోమప్ప కూడలిలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కుర్ణి కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, సి యు బి కన్వీనర్లు, నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): చేనేత సంక్షేమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో ఉచిత విద్యుత్ పథకం"కు సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారికంగా విడుదల చేశారు. 07 మంది ఉచిత విద్యుత్ పథకం లబ్దిదారులకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం "ఉచిత విద్యుత్ పథకం" ద్వారా చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని, ఈ పథకం ద్వారా ఒక్కొక్క చేనేత కుటుంబానికి నెలకు రూ. 720/- చొప్పున సంవత్సరానికి మొత్తం రూ.8640/- మరియు ఒక్కొక్క పవర్ లూం యూనిట్ నిర్వాహకులకు నెలకు రూ.1800/- చొప్పున సంవత్సరానికి మొత్తం రూ.21,600/- ఆర్థికంగా లబ్ది కలుగుతుందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఈ పథకం ద్వారా 2457 చేనేత కుటుంబాలకు మరియు 01 మరమగ్గ కుటుంబానికి లబ్ది కలుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా చేనేత కార్మికులపై విద్యుత్ వ్యయం భారం తగ్గి, వారి జీవనోపాధి మెరుగుపడటంతో పాటు ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, గ్రామీణ ఉపాధికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అలాగే, చిన్న మరియు గృహాధారిత చేనేత కార్మికులకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ జి.నాగరాజా రావు, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి, కర్నూలు ఉ నంద్యాల, శ్రీ వి.నరసింహా రెడ్డి, అభివృద్ధి అధికారి(చే.జౌ) మరియు సహాయ అభివృద్ధి అధికారులు(చే.జౌ), చేనేత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగంతో పాటు ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ (ఓపీ), రిజిస్ట్రేషన్ బ్లాక్, మెడికల్ ఎమర్జెన్సీ వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రత, సమయపాలన, సేవల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేసారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడం ప్రతి వైద్యుడి బాధ్యత అని సూచించారు. అలాగే, రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవలను మరింత మెరుగుపరచాలని, అత్యవసర సేవలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల్లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం సాధారణ కాన్పులకు పెద్దపీట:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల్లో కర్నూలు జిల్లా ప్రథమ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యధికంగా ప్రసవాలు నిర్వహించి కర్నూలు జిల్లా రాష్ట్రంలో టాప్ లో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. 2025 ఏప్రిల్ నుండి 2026 ఫిబ్రవరి వరకు 11 నెలలకు 5500 ప్రసవాలు లక్ష్యం కాగా లక్ష్యానికి మించి 145 శాతం తో 7982 ప్రసవాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో సాధారణ ప్రసవాలు 5881 కాగా, సిజేరియన్ కాన్పులు 2101 చేశామన్నారు. 30 శాతం మించి సిజేరియన్ కాన్పులు జరగకూడదని, జిల్లాలో 26 శాతం మాత్రమే సిజేరియన్ కాన్పులు చేసి, సాధారణ కాన్పులకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎంసీఎచ్ ఆదోని, ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్, పత్తికొండ , ఆలూరు, కోడుమూరు, వెల్దుర్తి, ఓర్వకల్లు సీహెచ్సీ ల్లో ఈ ప్రసవాలు జరిగాయని కలెక్టర్ వివరించారు.



# భూసారాన్ని పెంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): భూసారాన్ని పెంచడానికి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేసే విధంగా వారికి ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సహజ వ్యవసాయం పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ పీఎండీఎస్(ప్రే -మాన్సూనీ డ్రై సోయింగ్ ) మరియు పచ్చి రొట్ట ఎరువుల (గ్రీన్ మనూర్ ) సాగు చేసేలా అధికారులు జాగ్రత్త వహించాలన్నారు. భూమి లేని ఒక మహిళ, కేవలం 50 సెంట్ల భూమిని కౌలుకు తీసుకుని, సొంతంగా విత్తనాలు తయారు చేసుకుని ప్రకృతి వ్యవసాయం (నేచురాలి ఫార్మింగ్ ) ద్వారా నెలకు దాదాపు ?20,000 నుండి ?30,000 వరకు సంపాదిస్తూ, ఏడాదికి ?1.20 లక్షల ఆదాయం పొందుతున్నారన్నారు. కూలి పనుల కోసం గుంటూరు, హైదరాబాద్ లేదా కర్ణాటక వంటి ప్రాంతాలకు వలస వెళ్లేకంటే, ఇలాంటి స్వయం ఉపాధి మార్గాలు ఎంతో మేలని కలెక్టర్ పేర్కొన్నారు. నేల సారాన్ని కాపాడటం కొరకు పిల్లి పెసర, సన్ హెమ్ప్లు, దైంచా వంటి పచ్చి రొట్ట ఎరువుల (గ్రీన్ మనురే క్రాప్స్ ) వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్ర స్థాయి పర్యటనలు పెంచాలని మరియు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, పంట నష్టాలు జరుగకుండా, రైతులకు సరైన మార్గదర్శకత్వం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయం,అనుబంధ శాఖల ద్వారా తలసరి ఆదాయాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని, స్థానిక నేల స్వభావం, వర్షపాతం మరియు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేయడంలో రైతులకు వ్యవసాయ అధికారులు సహాయపడాలన్నారు. పత్తికి మంచి ధర లభిస్తోంది, కాబట్టి దాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతుకు 3 ఎకరాలు ఉంటే, కనీసం 4 రకాల పంటలు వేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన పంటల సాగును పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ సంవత్సరం మల్లెపూల సాగు 1000 హెక్టార్ల లో పెంచాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం అన్నారు. మల్లె సాగు వల్ల రైతుకు నాలుగు, ఐదు నెలల కాలంలో మంచి ధర లభిస్తుందని, తద్వారా రైతు చేతికి ఎక్కువ డబ్బు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మల్లెపూలతో పాటు మామిడి, అరటి, దానిమ్మ పంటలను కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రతి మండలానికి కనీసం పది హాఫ్ మూన్ మోడళ్లను ఏర్పాటు చేసే విధంగా లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మండలాలలో ఎఫ్‌పిఓల సంఖ్య పెరగాలని, అందులో సభ్యుల సంఖ్య ఎంత పెరిగిందనే వివరాలను వ్యవసాయ అధికారులు ఇవ్వాలన్నారు. పంట పండించడమే కాకుండా, ఎక్కడ అమ్మితే ఎక్కువ లాభం వస్తుందో తెలుసుకోవడానికి కర్ణాటక,







హైదరాబాద్ వంటి ప్రాంతాలకు ఒక బృందాన్ని పంపి మార్కెట్ అధ్యయనం చేయించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రాయలసీమను ఉద్యానవన కేంద్రంగా మార్చేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా పోస్ట్ -హార్వెస్టు స్ట్రక్చర్స్ నిర్మాణానికి భారీ పెట్టుబడులు అవసరమని, ప్రభుత్వం ఒక సమగ్ర నమూనాను సిద్ధం చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పంటలను తరలించడానికి రోడ్ల అభివృద్ధి, రవాణా సౌకర్యాలు మరియు మార్కెటింగ్ సహాయంతో కూడిన ఒక లాజిస్టిక్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకాన్ని పెంచాలని కలెక్టర్ సూచించారు. ట్రాక్టర్లు, ప్లోయింగ్ మిషన్లు, టిల్లర్లు మరియు విత్తనాలు వేసే యంత్రాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఈఖూ) ద్వారా పొందేలా అవగాహన కల్పించాలని చెప్పారు. కూలీల కొరత మరియు పెరుగుతున్న ఖర్చుల వల్ల పెట్టుబడి పెరుగుతోందని, యంత్రాలను వాడటం ద్వారా ఈ ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు.యూరియా వాడకాన్ని గణనీయంగా తగ్గించాలని మరియు నానో యూరియా వినియోగాన్ని పెంచాలన్నారు. రైతులకు ఆదాయం పెరగాలంటే పశువుల పెంపకం చాలా ముఖ్యమని, ప్రతి రైతు కనీసం ఒక పశువునైనా (ఆవు, బర్రె, గొర్రె, మేక లేదా కోడి) పెంచాలని కలెక్టర్ సూచించారు. యానిమల్ హస్బెండరీ డిపార్ట్‌మెంట్‌కు కేవలం 400 పశువుల పంపిణీ లక్ష్యం సరిపోదని, జిల్లాలోని 3.5 లక్షల కుటుంబాలకు పశువులను అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసక్తి ఉన్న రైతులకు లోన్లు ఇప్పించి పశువులను కొనుగోలు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు నిరంతర ఆదాయం లభించాలని, వారి తలసరి ఆదాయం పెరగడమే తన ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళ, బుధవారాల్లో ఈ విషయాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పంటలు వేసేటప్పుడు వెదజల్లడం కాకుండా, బెడ్స్ వేసుకోవాలని లేదా డిబ్లర్ ఉపయోగించాలని, దిగుబడి పెంచడానికి మెరుగైన విత్తన రకాలను వాడాలనే విషయాల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కె.వి.కె శాస్త్రవేత్తల సహాయంతో కొత్త టెక్నిక్స్ నేర్చుకుని, ఆ సమాచారాన్ని రైతులకు చేరవేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత ఉన్న చోట అందరూ వరి సాగు చేస్తున్నారని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. వరి సాగును తగ్గించి ఆయిల్ పామ్ వంటి ఇతర లాభదాయకమైన పంటల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు. హాఫ్ మూన్ మోడల్ మరియు పీఎండీఎస్ పద్ధతులలో సుమారు 15 రకాల విత్తనాలతో సీడ్ పెల్లెట్స్ ఎలా తయారు చేసుకోవాలో, వాటిని ఎలా చల్లాలో రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ పద్ధతి ద్వారా 45 రోజుల్లోనే పంట చేతికి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వారికి ఉన్న పొలంలో కేవలం ఒక పంట కాకుండా 4, 5 రకాల పంటలు వేయడం, పాడి పశువులను పెంచడం ద్వారా వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ కు వివరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, న్యాచురల్ ఫార్మింగ్ అధికారి మాధురి, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ విధానాలతో ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించాలి

**రైతులకు నీటి నిర్వహణ, పోషక లోపాలపై అవగాహన అత్యవసరం**
**ఉద్యాన పంటల పెంపుతో జిల్లాకు ఆర్థిక వృద్ధి సాధ్యం**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల, ఏప్రిల్ 02 (శ్రీచక్ర): జిల్లాలో ఉద్యాన పంటలను విస్తృతంగా పెంపొందించడం ద్వారా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)ను పెంచే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న బి9 గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (ఏసీ) - కన్వర్జెన్స్ విభాగాల సమన్వయ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావంతో ఇప్పటికే జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, రాబోయే మే, జూన్ నెలల్లో మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో భూమి సారాన్ని కాపాడుకోవడం, లాభదాయకమైన పంటల ఎంపిక వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించడం అవసరమన్నారు. పీఎండీఎస్ విధానం ద్వారా భూమిని ఏడాది పొడవునా పంటలతో కప్పి ఉంచవచ్చని, ఇది ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. రైతులు ఈ విధానాన్ని విస్తృతంగా అనుసరించి, అందుబాటులో ఉన్న పీఎండీఎస్ కిట్లను పూర్తిగా పొలాల గట్లను వెడల్పుగా







తయారు చేసి వాటిపై కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతుల ఖర్చులు తగ్గడంతో పాటు, పంటల నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో నైట్రోజన్ లోపం ఉండగా, ఫాస్ఫరస్ అధికంగా ఉండటం, జింక్, సల్ఫర్ తక్కువగా ఉండటం గమనార్హమని తెలిపారు. అందువల్ల రైతులు భూసార పరీక్షలు చేయించుకొని అవసరమైన పోషకాలను గుర్తించి, యూరియా, డీఏపీపై ఆధారపడకుండా కాంప్లెక్స్ ఎరువులను వినియోగించాలని సూచించారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, అధిక నీరు అవసరమయ్యే వరి సాగును తగ్గించి ఉద్యాన పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న ఉద్యాన పంటల విస్తరణలో జిల్లా అధికారులు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన, డీఆర్‌డీఏ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరవేయాలని కలెక్టర్ సూచించారు. అధికారులు తమ పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకుంటూ, రైతులకు మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు, డీఆర్‌డీఏ ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ నిపుణులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో పశువులకు 5 జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు కు చర్యలు:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , ఏప్రిల్ 2 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాలో పొట్టేలు , మేకలు , గొర్రెలు యొక్క అధిక నివాస సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని ఐదు ప్రాంతాలలో వాటికి అవసరమైన జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి సంబంధిత కమిటీ సభ్యులను ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధ్యక్షతన జిల్లాలో పశుసంవర్ధక శాఖకు చెందిన షీప్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనరిక్ మందుల అవుట్లెట్ లను ఏర్పాటు చేయుటకై కమిటీ సమావేశాన్ని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో పొట్టేలు , మేకలు , గొర్రెలు అధిక సంఖ్య లో ఉన్న ఐదు ప్రాంతాలు కర్నూలు , ఆదోని , పత్తికొండ , కోడుమూరు , హోలగుంద లలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పశు వైద్యశాలలలోని ప్రభుత్వ భవనాలు లేదా ఆసుపత్రి ప్రభుత్వ స్థలాలలో జనరిక్ మందుల షాపులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ జెడి హేమంత్ కుమార్ ను ఆదేశించారు. ఈ మందుల దుకాణాలు ఏర్పాటు చేయడానికి కమిటీ సభ్యులు అన్ని విధాలుగా సహకరించాలని ఆదేశించారు.ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ భవనాల కు సంబంధించిన రెంట్ ప్రపోజల్స్ మరియు రెవెన్యూ అధికారుల సహాయంతో వారు వాడుకునే స్థలాల లీజ్ ప్రపోజల్ , ఎస్టిమేషన్లు ఇవ్వవలసిందిగా , డ్రగ్ కంట్రోల్ అధికారి దుకాణాలకు లైసెన్సులు మంజూరు చేయడం , జిల్లా సహకార



శాఖ అధికారి షీప్ సొసైటీ సహకార సంఘాల ఆధ్వర్యంలో 4 దుకాణాలు మరియు స్వయం సహాయక బృందం తో ఒకటి ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొన వలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ జెడి మాట్లాడుతూ షీట్ ఫెడరేషన్ ఒక దుకాణం యూనిట్ కాస్ట్ 3 లక్షలు 61 వేలుగా నిర్ణయించడం జరిగిందని , నాలుగు సంఘాలు ఇప్పటివరకు ముందుకు వచ్చాయని , హ్వాళగుంద దుకాణానికి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అందుకుగాను వారికి 1లక్ష 50 వేల రూపాయల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద ఇస్తుందని మిగిలిన నాలుగు దుకాణాలకు ఆంధ్రప్రదేశ్ షీప్ ఫెడరేషన్ 1,50,000 సబ్సిడీ భరిస్తుందని కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జెడి పశుసంవర్ధక శాఖ హేమంత్ కుమార్ , ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి , ఏడి డ్రగ్స్ కంట్రోల్ హరి హర తేజ ,డిసిఓ శిరీష , ఏడి షీప్ డెవలప్మెంట్ రవిప్రకాష్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## మంగళగిరిలో టీడీపీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న సీనియర్ నేత తీగల

### సురేష్ బాబు...,ప్రభుత్వ పాలన,పార్టీ సమన్వయమే లక్ష్యంగా మంగళగిరి వేదికగా రెండు రోజుల శిక్షణా శిబిరం...,



కోట :ఏప్రిల్ 2 (శ్రీ చక్ర): మంగళగిరిలో గల తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా పార్టీ కో–క్లస్టర్ ఇన్‌చార్జులకు దిశానిర్దేశం చేసేందుకు ఉద్దేశించిన ఈ శిక్షణా తరగతుల్లో కోట పట్టణానికి చెందిన అధికార పార్టీ సీనియర్ నాయకులు తీగల సురేష్ బాబు పాల్గొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రభుత్వానికి–పార్టీకి మధ్య సమన్వయం పెంచడం, అలాగే భవిష్యత్ కార్యాచరణపై నాయకులకు మార్గనిర్దేశం చేసేందుకు అధిష్ఠానం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు ముఖ్య నాయకులు హాజరైన ఈ సమావేశాల్లో.. కోట మండలానికి చెందిన తీగల సురేష్ బాబు తొలిరోజు శిక్షణలో చురుగ్గా పాల్గొన్నారు. అధికార పార్టీగా ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూనే, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అధినాయకత్వం సూచించిన వ్యూహాలను ఆయన ఈ సందర్భంగా తెలుసుకున్నారు. రెండవ రోజు కూడా కొనసాగనున్న ఈ తరగతుల్లో.. ప్రభుత్వ విజయాలను గడపగడపకూ చేరవేసే విధానాలపై కో–క్లస్టర్ నాయకులకు మరింత లోతుగా అవగాహన కల్పించనున్నారు.


## స్టాంప్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఎంత క్రమబద్ధంగా ఉందో డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ కూడా అంతే క్రమబద్ధంగా ఉండాలి : హైకోర్టు న్యాయవాది జక్కుల శ్రీరామమూర్తి



సత్యవేడు,ఏప్రిల్ 02(శ్రీ చక్ర)దేశంలో ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు, ఒప్పందాల ప్రక్రియలో "స్టాంప్ రిజిస్ట్రేషన్" కీలక భాగం. స్టాంప్ వెండర్ దగ్గర కొనుగోలు చేసే ప్రతి స్టాంప్ పేపర్ ప్రభుత్వ నియంత్రణలో ఉండటం వల్ల పారదర్శకత, నమ్మకం ఏర్పడుతుంది. అయితే అదే స్థాయిలో డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థలో నియంత్రణ లేకపోవడం అనేక సమస్యలకు దారితీస్తోంది.ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో డాక్యుమెంట్ రైటర్లు ఎలాంటి అధికారిక గుర్తింపు లేకుండా పనిచేస్తున్నారు. వీరిలో కొందరికి సరైన చట్టపరమైన అవగాహన లేకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ సమయంలో పొరపాట్లు జరుగుతున్నాయి. ఈ పొరపాట్లు తరువాత పెద్ద వివాదాలకు, కోర్టు కేసులకు కారణమవుతున్నాయి. చివరికి నష్టపోయేది సాధారణ ప్రజలే.అందుకే స్టాంప్ వెండర్‌ల మాదిరిగానే డాక్యుమెంట్ రైటర్లను కూడా తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలి. ప్రభుత్వం వారి అర్హతలను పరీక్షించి, శిక్షణ ఇచ్చి, అధికారిక గుర్తింపు ఇవ్వాలి. ఇలా చేస్తే:,డాక్యుమెంట్‌లలో తప్పులు తగ్గుతాయి,మోసాలకు అడ్డుకట్ట పడుతుందిప్రజల్లో నమ్మకం పెరుగుతుందిరిజిస్ట్రేషన్ వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుందిఇకపోతే, రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ రైటర్లకు ఒక ప్రత్యేక ఐడి, లైసెన్స్ ఇవ్వడం ద్వారా బాధ్యతను కూడా నిర్ధారించవచ్చు. ఏదైనా తప్పిదం జరిగితే వారిపై చర్యలు తీసుకోవడం సులభం అవుతుంది. సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ కాలంలో డాక్యుమెంట్ వ్యవస్థను కూడా ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి పద్ధతులతో పాటు డాక్యుమెంట్ రైటర్లను నియంత్రణలోకి తేవడం అత్యవసరం.మొత్తానికి, స్టాంప్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఎంత క్రమబద్ధంగా ఉందో, డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ కూడా అంతే క్రమబద్ధంగా ఉండాలి. అప్పుడే లోపాలకు తావు లేకుండా, ప్రజలకు న్యాయం జరిగే విధంగా వ్యవస్థ ముందుకు సాగుతుంది.

## సేవలకి సత్కారం బాధ్యతలకి వీడ్కోలు

వరదయ్యపాలెం, ఏప్రిల్ 02(శ్రీచక్ర):గ్రామాభివృద్ధి అనే పదం కేవలం పనులతో మాత్రమే పరిమితం కాదు? అది నాయకత్వం, నిబద్ధత, ప్రజలతో అనుబంధం కలిసిన సమగ్ర ప్రయాణం. వరదయ్యపాలెం పంచాయతీ కమిటీకి నిర్వహించిన సాదర వీడ్కోలు కార్యక్రమం ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేసింది.తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం పంచాయతీసర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ చంద్రబాబు, వార్డ్ సభ్యులు తమ పదవీకాలంలో గ్రామానికి అందించిన సేవలు అభినందనీయమైనవి. అభివృద్ధి పనులు చేపట్టడం మాత్రమే కాకుండా, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపించడం వారి నాయకత్వానికి నిదర్శనం.ప్రతి గ్రామానికి అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ. ఒక కమిటీ ప్రారంభించిన పనులను, తదుపరి కమిటీ ముందుకు తీసుకెళ్లాలి. ఈ క్రమంలో గత కమిటీ చేసిన కృషి, వేసిన పునాది ఎంతో ముఖ్యమైనది. అదే గ్రామ ప్రగతికి బలమైన ఆధారం అవుతుంది."మీతో కలిసి పనిచేయడం మరువలేనిది" అని ఈఓ డ డిప్యూటీ ఎంపీడీఓ బసిరెడ్డి పేర్కొనడం, కమిటీతో ఉన్న సత్సంబంధాలను ప్రతిబింబిస్తుంది.అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది.ఇలాంటి వీడ్కోలు కార్యక్రమాలు కేవలం ఒక ఆచారం కాదు? సేవలను గుర్తించి, కృషిని గౌరవించే వేదిక. ఇవి భవిష్యత్తులో బాధ్యతలు స్వీకరించే వారికి ప్రేరణగా నిలుస్తాయి.ఇప్పుడు కొత్త కమిటీ ముందున్న సవాళ్లు పెద్దవే. కానీ, గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని, ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తే? వరదయ్యపాలెం అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుంది. సేవలు ముగిసినా? సేవాస్ఫూర్తి కొనసాగాలి అని సూచించారు.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం






వరదయ్యపాలెం ఏప్రిల్ 2(శ్రీ చక్ర)సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకేవీబీ పురంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే,రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీసత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం కేవీబీ పురం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ముందుగా ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం.. కేవీబీ పురం శ్రీనివాసపురం పంచాయతీలకు చెందిన రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారుభూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన ఈ కొత్త పాసుపుస్తకాలను ఆయన స్వయంగా రైతులకు అందజేశారు.దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్యలను పరిష్కరించి, రైతులకు భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడమే తమ బాధ్యత అని ఎమ్మెల్యే ఆదిమూలం పునరుద్ఘాటించారు.సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


## మంత్రి సుభాష్ ఇలాకాలో శిలాఫలకం రగడ


### కావాలనే చేశారా యాదృచ్ఛికమా

### రాజీనామా చేసిన సర్పంచ్ మళ్లీ ప్రత్యక్షం

### అవమానం జరిగిందంటూ అసహనం వ్యక్తం చేస్తున్న జనసైనికులు

### తప్పు అధికారులుదా ప్రజాప్రతినిధులదా









రామచంద్రపురం, ఎప్రిల్ 2( శ్రీచక్ర)ద్రాక్షారామంలో భారీ వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తిచేసి మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ సమక్షంలో గురువారం అట్టహాసంగా ప్రారంభించిన కార్యక్రమానికి ఏర్పాటుచేసిన శిలాఫలకంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరు ఏక వచనంతో సంబోధించడంతో కార్యక్రమానికి హాజరైన జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవమానానికి గురైనట్లు పేర్కొన్నారు. ఇది కావాలనే చేశారా లేక యాదృచ్ఛికంగా జరిగిందా అనేది గ్రామంలో చర్చనీయాంసంగా మారింది. ఇదిలా ఉండగా గత నెల 12 వ తేదిన ద్రాక్షారామం సర్పంచ్ గా తాను పదవికి రాజీనామా చేస్తున్నట్లు కోనసీమ జిల్లా పంచాయతీ అధికారిణికి సర్పంచ్ కొత్తపల్లి అరుణ స్వయంగా రాజీనామా లేఖను అందజేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్, మంత్రి సుభాష్ గ్రామ విస్తరణ అధికారులకు సైతం విషయం తెలియజేశారు.నాడు అన్ని పత్రికల్లో ప్రముఖంగా ఈ వార్త ప్రచురించిన సంగతి విదితమే. అయితే గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏర్పాటుచేసిన శిలాఫలకంలో "ఆహ్వానించువారు శ్రీమతి కొత్తపల్లి అరుణ సర్పంచ్ ద్రాక్షారామం" అని ప్రత్యేకంగా వేయించుకుని శిలాఫలకంలో అన్ని పేర్లలో గారు అను సంబోధించి విశిష్టత అతిధి అయిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరును ఏకవచనంతో సంబోధించి వేయించటం వెనక ఆంతర్యం ఏమిటని స్థానికులు సైతం చర్చించుకుంటున్నారు . ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ప్రధాన కారణం జనసేన పార్టీ అని రాష్ట్ర ప్రజలకు తెలిసిందే . రామచంద్రపురం నియోజకవర్గంలో మాత్రం ఇక్కడ జనసైనికులను దూరంగా పెడుతూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి ప్రధానంగా టిడిపికే అధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపట్టటం జనసేనకులకు ఎంత మాత్రం రుచించడం లేదు. అయితే ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్న పోలిశెట్టి చంద్రశేఖర్ ఇదంతా నాకెందుకులే అనుకుంటున్నారో ఏమో కానీ ఏ కార్యక్రమం చేసిన మంత్రి సుభాష్ పక్కనే ఉంటూ ప్రేక్షకపాత్ర వహించడమే తప్ప జరుగుతున్న పరిణామాలను వేలెత్తి చూపించకుండా మౌనంగా ఉండటంపై ఇక్కడ మెజార్టీ జనసైనికులకు మాత్రం మింగుడు పడడం లేదు . అలాగే శిలాఫలకంలో అందరి పేర్లు గారుఅని సంబోధించి పవన్ కళ్యాణ్ తో పాటు మరో ఇద్దరు నేతలు పేర్లు కూడా ఉండటం కొసమెరుపు .గురువారం ఇక్కడ కోటి 66 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున జరిగిన కార్యక్రమాలలో జరిగిన అవమానాన్ని ఇన్చార్జి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లగా తాను గమనించలేదు అనడం గమనార్హం.లోపం అధికారులదా ప్రజాప్రతినిధులదా.గత నెలలో తాను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించుకున్న సర్పంచ్ కొత్తపల్లి అరుణ ఈ కార్యక్రమానికి అంతా తానే ముందుండి నడిపించడం, శిలాఫలకం సైతం ఏర్పాటు లో తాను ఆహ్వానితురాలుగా ప్రకటించుకోవడం వెనక ఇక్కడ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేరుని కావాలనే అలా వేయించారా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా శిలాఫలకం ప్రారంభోత్సవానికి వేసే ముందు సంబంధిత అధికారులు ఒకటికి రెండుసార్లు పరిశీలించిన తరువాతనే అనుమతి ఇవ్వాలని అలా చేయకపోవడం కూడా అధికారులు తప్పదు మేనని స్పష్టమవుతుంది. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వంలో రామచంద్రపురం నియోజవర్గంలో జన సైనికులను చిన్నచూపు చూస్తూ ఇటివల కార్యక్రమా లకు పిలవడంలో కొందరినే పరిమితం చేసి మిగిలిన వారిని పిలవకపోవడంపై అసంతృప్తిగా కేడర్ ఉంది. అది కాక వారం 10 రోజులను అంగామా చేస్తున్న కార్యక్రమం సైతం అదే రోజు తూతూ మంత్రంగా పిలిచే చేతులు దులుపుకుంటున్నారని జన సైనికులు బాహాటంగానే చెబుతున్నారు

## తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ ను ఘనంగా సన్మానించిన ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్...,

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సాయంతోనే ఈ సమస్యకు పరిష్కారం...,




కోట:ఏప్రిల్ 2 (శ్రీ చక్ర) : కోట మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు సమ్మిళితంగా తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ను ఘనంగా పూలమాలలు, శాలువాలు,బొకేలు, బహుమతులతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ నేపద్యంలో గత ఎన్నో సంవత్సరాలు నుండి కోట మెయిన్ రోడ్డు నుండి గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారి సక్రమంగా లేకపోవడంతో విద్యార్థుల యొక్క అభివృద్ధి ధ్యేయంగా ఆలోచించే షేక్.జలీల్ అహ్మద్ గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కోటి రూపాయల తో సిసి రోడ్లు విద్యుత్తు ఏర్పాటను అందజేయడం జరిగింది.గత ఎన్నో సంవత్సరాలు నుండి ఆ రోడ్డుపై రాకపోకలు సాగించే గురుకుల ఉపాధ్యాయులు,విద్యార్థులు అనేక రకాల సమస్యలు పడేవారు. ఎట్టకేలకు సిమెంటు రోడ్డు నిర్మాణము,విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్తు వెలుగులు నింపిన షేక్ జలీల్ అహ్మద్ ను కనివిని ఎరుగని రీతిలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అద్దూరి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గురుకుల పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, విద్యార్థులు రోడ్డు సరిగా లేకపోవడం,అదేవిధంగా రాత్రి స్టడీ అవర్స్ కు వచ్చిపోయే ఉపాధ్యాయులు విద్యుత్ లైట్లు లేక నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొనేవారు అని అన్నారు. అలాంటి ఈ పరిస్థితుల్లో షేక్. జలీల్ అహ్మద్ స్పందించి సరైన రోడ్డు మార్గం విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయడం ఓ వినూత్నమైన సన్నివేశమని గుర్తు చేశారు.ఇలాంటి మంచి హృదయం ఉన్న జలీల్ అహ్మద్ ను గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోరని తెలియజేశారు.అదేవిధంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని సదుద్దేశంతో అటు ఉపాధ్యాయులకు ఇటు విద్యార్థులకు అన్ని సౌకర్యవంతంగా ఉంటే సరైన మార్గాలు అందుకోవచ్చు అనే ఉద్దేశంతో ఇలాంటి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సౌకర్యవంతమైన కల్పించడంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాత్ర ఎంతో ప్రధానమైనదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారికి పింఛన్లు ఇవ్వాలి

### కలెక్టర్ ను కోరిన ఇమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ వలి డిమాండ



మార్కాపురం ఏప్రిల్ 2 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా మొట్టమొదటి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం.విజయ సునీత ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి వారికి స్వాగతం పలకడం జరిగినది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కాపురం జిల్లా కలెక్టర్ గారికి ఓ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని మరియు చాలామంది మా ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు చెందిన వ్యక్తులు మరియు మధ్యతరగతి వ్యక్తులు తమ వయస్సు 60 సంవత్సరాలకు పైబడిన ఇంతవరకు ప్రభుత్వం మా గురించి పట్టుకు పట్టించుకోవడం లేదని వారి యొక్క సమస్యను తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు మరియు అంగవైకల్యం కలిగిన కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులతోటి మార్కాపురం జిల్లా కలెక్టర్ కి తమ సమస్యను తెలిపారు. ఈ సందర్భంగా వారి యొక్క సమస్యను మరియు కొత్త పెన్షన్లు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహనాభాను, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ అబ్దుల్లా మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయిని ప్రతిభ అభినందించిన కలెక్టర్ విజయ సునీత ఐ ఏ ఎస్



మార్కాపురం ఏప్రిల్ 2 ( శ్రీ చక్ర)మార్కాపురం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీ క్రీడా మైదానంలో సోమ,మంగళ వారాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మార్కాపురం పట్టణానికి చెందిన మహిళ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల డోలా శ్యామలాదేవి ప్రతిభ చాటారు .45 వయస్సు విభాగంలో హై జంప్ లో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఈనెల 17,18,19 తేదీల్లో థాయిలాండ్ వరల్డ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ యం.విజయ సునీత ప్రత్యేకంగా డోలా శ్యామలాదేవి నీ అభినందించారు.


## ఊపుదంపుడు ఉపన్యాసాలు మాని.మహిళా.ఉపాధి.కార్యక్రమాలు చేపట్టండికూటమి సర్కార్ కు, వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచన,



మార్కాపురం ఏప్రిల్ 2 ( శ్రీ చక్ర (మార్కాపురం ఊపుదంపుడు ఉపన్యాసాలు మాని రాష్ట్రంలోని నిరుపేద మహిళలకు ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాలని కూటమి సర్కార్ కు వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సూచించారు. రాష్ట్రంలోని మహిళలకు అది చేస్తాం ఇది చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న కూటమి ప్రభుత్వం ఆచరణలో చేసిందేమీ లేదని విమర్శించారు. ఉత్తుత్తి ప్రకటనలతో మహిళలను ఇంకెన్నాళ్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని మైనార్టీ మహిళల పరిస్థితి చూస్తే మరింత ధారుణంగా ఉందన్నారు. ఆధునిక జీవన విద్దానంలో భార్య,భర్తలు ఉద్యోగాలు చేస్తే గాని పూటగడవని పరిస్థితి. ఇక మైనార్టీ లలో అత్యంత పేదరికంలో ఉన్నారు. చాలిచాలని అదాయంతో పేద మైనార్టీలు మరింత పేదరికంలో నెట్టేయబడుతున్నారు.ఈ పేద మైనార్టీ మహిళలలో అత్యదికంగా నిరక్షరస్యత ఉంది.ఈ జీవనవిధానం వారిని ప్రభుత్వం అన్ని విధాలా సహకరించి ఉపాధి కల్పన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కూటమి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. మైనార్టీ మహిళలకు ఇంట్లోనే ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పథకాలను అమలు చేయాలని ఆయన సూచించారు. బ్యాంకులతో నిమిత్తం లేకుండా నేరుగా మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమరావతికి చట్టబద్ధత.. శుభపరిణామం : డా. ఏలూరి రామచంద్రారెడ్డి

మార్కాపురం ఏప్రిల్ 2 (శ్రీ చక్ర)మార్కాపురం: అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఆమోదం తెలపడం శుభపరిణామమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి ప్రాజెక్టు విషయంలో గతంలో నెలకొన్న సందిగ్ధత దురదృష్టకరమని అన్నారు. 2015లో అమరావతి శంకుస్థాపన నుండి నేటి వరకు రాజధాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా, పార్లమెంటులో అమరావతికి అధికారిక గుర్తింపు రావడం ఒక కీలక ముందడుగుగా ఆయన అభివర్ణించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు, చట్టబద్ధత విషయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను సమర్థంగా నిర్వహించిందని, ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అమరావతి అభివృద్ధి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.. అమరావతితోపాటు ఇతర ప్రాంతాల అభివృద్ధి జరగాలని ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు.. జిల్లాకు అతిముఖ్యమైన వెలిగొండ ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా పూర్తి చేస్తే రైతులకు మేలు జరుగుతుందని డాక్టర్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.



## యానిమేటర్లకు 5 జీ న్యూస్

విజయవాడ, ఏప్రిల్ 2, ఏపీ ప్రభుత్వం రెండు నెలల క్రితం యానిమేటర్లకు ఇచ్చిన హామీ ఇచ్చిన హామీని త్వరలోనే నెరవేర్చనుంది. యానిమేటర్లందరికీ 5జీ మొబైల్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే అధికారులు జిల్లాలకు మొబైల్స్‌ను పంపించారు. త్వరలోనే యానిమేటర్లకు మొబైల్స్‌ను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. యానిమేటర్లకు ఇస్తున్న ఒక్కో ఫోన్ విలువ రూ.15 వేలు.. ఈ కొత్త మొబైల్స్ ద్వారా సేవల్ని మరింత వేగవంతం చేస్తామని యానిమేటర్లు చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యానిమేటర్లకు (వీవోఏ) తీపికబురు చెప్పింది. రెండు నెలల క్రితం చెప్పిన విధంగా యానిమేటర్లకు 5జీ మొబైల్స్‌ను అందించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు జిల్లాలకు మొబైల్స్‌ను ఇప్పటికే పంపించారు.. అవి డీఆర్డీఏ కార్యాలయాలకు చేరాయి. త్వరలోనే మొబైల్స్‌ను యానిమేటర్లకు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. యానిమేటర్లకు ఇస్తున్న ఒక్కో ఫోన్ ధర రూ. 15 వేల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఈ మొబైల్స్ ద్వారా యానిమేటర్లు ప్రజలకు మరింత వేగంగా సేవలు అందించనున్నారు.డీఆర్‌డీఏ (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో యానిమేటర్లు పొదుపు సంఘాలకు అండగా ఉంటున్నారు. సంఘాల పని తీరు పర్యవేక్షించడం, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రుణాలు ఇప్పించడం, ప్రభుత్వ రాయితీలు, వడ్డీ లేని రుణాలు, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, డబ్బులు-మన లెక్కలు అనే యాప్‌కు సంబంధించిన సేవలను యానిమేటర్లు అందిస్తున్నారు. వీరు విధినిర్వహణలో భాగంగా కొన్ని యాప్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే వీరికి గతంలో ఇచ్చిన మొబైల్స్, ట్యాబ్స్ పనిచేయకపోవడంతో.. సొంత మొబైల్స్ వాడుతున్నారు. కొంత మంది ఫోన్లు మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు.దీంతో తమకు మొబైల్స్ ఇవ్వాలని యానిమేటర్లు ప్రభుత్వాన్ని కోరారు. వారిని వినతి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మొబైల్స్ అందించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 వేల 500 మంది యానిమేటర్లు.. 5 వేల మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు మొబైల్స్ అందించనున్నారు. ఈ మొబైల్స్ అందిస్తే సేవల్ని మరింత వేగవంతం చేస్తామని యానిమేటర్లు చెబుతున్నారుఏపీ ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు కూడా మొబైల్స్ అందించిన సంగతి తెలిసిందే. వారికి ఒక్కొక్కరికి రూ.12,500 విలువైన ఫోన్లను అందించడం కోసం ప్రభుత్వం రూ.74 కోట్లు ఖర్చు చేసింది. అంగన్‌వాడీలలో లబ్ధిదారుల వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం వారందరికి మొబైల్స్ అందించింది. మొత్తం మీద అంగన్‌వాడీలకు మొబైల్ కష్టాలు తీరిపోగా.. ఇటు త్వరలోనే యానిమేటర్లకు కూడా కొత్త 5జీ మొబైల్స్ అందజేయనున్నారు.

## హైదరాబాద్ కు రెండు విమాన సర్వీసులు

విజయవాడ, ఏప్రిల్ 2, ఏపీ నుంచి కొత్తగా పలు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు కనెక్టివిటీని పెంచేలా ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం నుంచి మూడు కొత్త సర్వీసులు ప్లాన్ చేయగా.. తాజాగా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొత్తగా మరో రెండు విమాన సర్వీసులు ప్రారంభించనున్నారు. ఈ నెల 10 నుంచి ఒక విమాన సర్వీసు, 17 నుంచి మరో సర్వీస్ అందుబాటులోకి రానుంది విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు రెండు కొత్త విమాన సర్వీసులు నడపనున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ రెండు సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త విమాన సర్వీస్ హైదరాబాద్‌లో ఉదయం 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 7.10 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది అన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి ఉదయం 07:30గంటలకు బయలుదేరి ఉదయం 08:40గంటలకు హైదరాబాద్‌కు వెళుతుందన్నారు.,ఈనెల 17 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన మరో సర్వీసు హైదరాబాద్-విజయవాడ మధ్య అందబాటులోకి వస్తుందని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ విమానం 10:10 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి.. ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుందని ప్రకటించారు. ఈ రెండు సర్వీసుల్లో విమాన ఛార్జీలు రూ.4వేల నుంచి రూ.8 వేల మధ్య ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఈ రెండు విమాన సర్వీసుల్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు ప్రజలకు విమానయానాన్ని మరింత చేరువ చేయడంతో పాటు.. ప్రధాన నగరాల మధ్య విమానయాన అనుసంధానానికి ఉడాన్ పథకం ఎంతో దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలోని కడప, కర్నూలు విమానాశ్రయాలను ఉడాన్ ఫథకం కింద అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారువిజయవాడ మాత్రమే కాదు రాజమహేంద్రవరం నుంచి కూడా కొత్తగా మూడు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ఈ సర్వీసులు కూడా రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్‌కు నడపనున్నారని ప్రకటించారు.

## ఇమేజ్ ను డ్యామేజ్ చేస్తున్న మావిగన్...



విజయవాడ, ఏప్రిల్ 2, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత ఐదేళ్లుగా 'రాజధాని' అనే అంశం ఒక ముగింపు లేని ప్రహసనంలా సాగుతోంది. మూడు రాజధానులంటూ గతంలో చేసిన ప్రయోగాలు విఫలమై, ప్రస్తుతం అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తున్న తరుణంలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాజాగా తెరపైకి తెచ్చిన 'మావిగన్' అనే వింత పేరు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాస్యాస్పదంగా మారింది. సీరియస్ రాజకీయాలు చేయాల్సిన సమయంలో జగన్ ఇలాంటి వింత పేర్లతో ముందుకు రావడంపై నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడుతున్నారు.అక్షరాలను కలిపి ఏదో ఇంటర్నేషనల్ బ్రాండ్ పేరులా వినిపిస్తున్న ఈ 'మావిగన్' అనే పదం వినగానే జనం నోరెళ్లబెడుతున్నారు. అసలు ఈ పేరు ఎక్కడ నుండి పుట్టింది? దీని వెనుక ఉన్న లాజిక్ ఏంటి? అని ఆరా తీస్తున్నారు. రాజధాని విషయంలో ఇప్పటికే ప్రజల్లో ఉన్న గందరగోళాన్ని తొలగించాల్సింది పోయి, ఇలాంటి అల్లాటప్పా పేర్లతో కాలయాపన చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. “గతంలో మూడు రాజధానులు అన్నారు, ఇప్పుడు ఈ కొత్త 'గన్' ఎక్కడి నుండి వచ్చింది?” అంటూ సామాన్యులు జోకులు వేసుకుంటున్నారు.ఈ 'మావిగన్' పేరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించిన తీరు ఇప్పుడు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతోంది. మీడియా ప్రతినిధులు ఈ పేరును ప్రస్తావించగానే, పవన్ కళ్యాణ్ ఆపుకోలేక నవ్విన తీరు జగన్ రాజకీయ పరిజ్ఞానంపై ఆయనకున్న అభిప్రాయాన్ని స్పష్టం చేసింది. “ఇన్ని వింత పేర్లు వీరికి ఎక్కడ దొరుకుతాయో ఏమో!” అన్నట్లుగా పవన్ ఇచ్చిన ఆ వెటకారపు నవ్వు, జగన్ ప్రతిపాదన ఎంత సిల్లీగా ఉందో చెప్పకనే చెప్పిఒక బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన వ్యక్తి, ఇలాంటి హాస్యాస్పదమైన మాటలతో నవ్వులపాలవ్వడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పవన్ నవ్వు జగన్ వైఖరికి ఒక బలమైన మౌన కౌంటర్ లా మారిందని చర్చించుకుంటున్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన ఎక్స్, వాట్సాప్ గ్రూపుల్లో 'మావిగన్' పై రచ్చ మామూలుగా లేదు. “మావిగన్ అంటే ఏదో కొత్త రకమైన విదేశీ తుపాకీ పేరులా ఉంది'' అని కొందరు సెటైర్లు వేస్తుంటే, మరికొందరు “సీజన్ మారినప్పుడల్లా రాజధాని పేరు మార్చడం జగన్ కే చెల్లింది'' అని విమర్శిస్తున్నారు. జగన్ పాత వీడియోలను, ఇప్పటి మావిగన్ మాటలను కలిపి నెటిజన్లు క్రియేటివ్ పేరడీ వీడియోలు సృష్టిస్తున్నారు. ఒక సీరియస్ రాజకీయ అంశాన్ని జగన్ కామెడీ షోగా మార్చేశారని, అందుకే ఆయనను విమర్శించాలన్నా జాలి వేస్తోందని నెటిజన్లు 'పాపం జగన్' అంటూ హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ చేస్తున్నారు.అమరావతిని అడ్డుకోవడానికి జగన్ ఎన్ని దారులు వెతికినా చివరకు ఇలాంటి సిల్లీ ప్రతిపాదనల దగ్గరే ఆగిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్లమెంట్ చట్టం చేస్తున్నా సరే, ఇంకా ఏదో ఒక వింత పేరుతో కాలయాపన చేయడం వల్ల పార్టీకే నష్టమని వైసీపీ నేతలు కూడా లోలోపల మదనపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది .మొత్తానికి, 'మావిగన్' పేరుతో జగన్ రెడ్డి తన రాజకీయా ల్లో మరో 'సెల్ఫ్ గోల్' వేసుకున్నారని స్పష్టమవుతోంది. రాష్ట్ర ప్రజల భవిష్య త్తుకు సంబంధించిన రాజధాని అంశాన్ని ఒక కుళ్లు జోక్ స్థాయికి తగ్గించేలా జగన్ వ్యవహరించడం శోచనీయమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతు న్నాయి. ఒకవేళ ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం అయితే, అది బెడిసికొట్టి జగన్ ఇమేజ్‌ను మరింత డ్యామేజ్ చేసిందనడంలో అతిశయోక్తి లేదు.

## తెగేదాక లాగుతున్న దువ్వాడ

శ్రీకాకుళం, ఏప్రిల్ 2, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మరో అసమ్మతి గళం సోషల్ మీడియా వేదికగా బయటకు వచ్చింది. వ్యక్తిగత వివాదాలతో పార్టీకి దూరం అయిన దువ్వాడ శ్రీనివాస్ ఇటీవలనే జగన్మోహన్ రెడ్డిని కలిశారు. త్వరలో వచ్చి కలుస్తానని చెప్పారు. మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటానని కూడా అన్నారు. దీంతో దువ్వాడ శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇస్తారని ఆయన అభిమానులు తెగ హడావిడి చేశారు.



కానీ ఇటీవల జరిగిన పరిణామాలతో దువ్వాడ శ్రీనివాస్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. వైసీపీలో ఆయన రీఎంట్రీ పై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆయన వైసీపీలో చేరడం దాదాపు అసాధ్యం అని కూడా తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో ఆయన వైసీపీలోకి తెచ్చుకునే ఛాన్స్ కనిపించడం లేదు శ్రీకాకుళం జిల్లాలో..ఇటీవల ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూలపేట పోర్టు సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా శ్రేణులంతా హాజరయ్యాయి. అయితే దీనిపై దువ్వాడ ఇది ఎంత అధర్మం అంటూ పోస్ట్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాన్ని పొలిటికల్ డ్రామాగా అభివర్ణించారు. పోర్టు లోపలికి 40 మందికి అనుమతి ఉంటే ధర్మాన ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. అధర్మంగా పూర్తికి పది మీటర్ల దూరంలో టెంట్లు వేసుకుని మాట్లాడి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. కోర్టుకు వంద మీటర్ల రోడ్డు కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాల కోసం అసలు ప్రస్తావించలేదని.. నిర్వాసితులకు తీవ్ర నిరాశ మిగిల్చారు అంటూ వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసిపి కార్యక్రమాన్ని దువ్వాడ శ్రీనివాస్ వ్యతిరేకించడం చూస్తుంటే మాత్రం ఆయన రీ యంత్రి విషయం తేలిపోయినట్లు అయింది.అధినేత జగన్మోహన్ రెడ్డి పట్ల వీర విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు దువ్వాడ శ్రీనివాస్. కానీ జిల్లాలో ధర్మాన సోదరులను వ్యతిరేకిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు ఏకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని డ్రామా తో అభివర్ణించడంతో దువ్వాడ శ్రీనివాస్ కు దారులు మూసుకుపోయినట్టే. దువ్వాడ విషయంలో జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలంతా ఒకే మాటతో ఉన్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత వివాదాలతో పార్టీని ఇబ్బందుల్లో పెట్టిన దువ్వాడను మరోసారి పార్టీలోకి తీసుకోవద్దని జగన్మోహన్ రెడ్డికి తేల్చి చెప్పినట్లు సమాచారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పోర్టు సందర్శన సక్సెస్ అయ్యిందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. కానీ దువ్వాడ శ్రీనివాస్ మాత్రం అదే కార్యక్రమం పై విమర్శలు చేయడంపై వైసీపీ నాయకత్వం కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు డోర్స్ క్లోజ్ అయినట్టే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి దువ్వాడ శ్రీనివాస్ కు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## అయోమయంలో వైసీపీ.. చిక్కుల్లో జగన్!


గుంటూరు, ఏప్రిల్ 2, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత సున్నితమైన, కీలకమైన అమరావతి విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరోసారి వ్యూహాత్మక తప్పిదం చేసిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. 2019-24 మధ్య మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి, ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకున్న తర్వాత కూడా ఆ పార్టీ తన పంథాను మార్చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. తాజాగా లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే ఏపీ పునర్విభజన సవరణ బిల్లు-2026 ఆమోదం పొందిన వేళ.. జగన్ మోహన్ రెడ్డి తెరపైకి తెచ్చిన మావిగన్ అనే కొత్త ప్రతిపాదన ఆ పార్టీని మరింత రాజకీయ రక్షణలో పడేసింది.మచిలీపట్నం, విజయవాడ, గుంటూరులను కలిపి మావిగన్ అనే గ్రోత్ కారిడార్‌ను రాజధానిగా జగన్ ప్రతిపాదించడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. అయితే, పార్లమెంట్ సాక్షిగా అమరావతికి శాసనపరమైన గుర్తింపు దక్కిన ఈ తరుణంలో ఇలాంటి ప్రతిపాదనలు చేయడం చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం లాంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అమరావతి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మాత్రమే కాదు, అది పార్లమెంట్ ఆమోదించిన చట్టం. జగన్ భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా తన వ్యక్తిగత కార్యాలయాలను ఎక్కడైనా పెట్టుకోవచ్చు కానీ, రాజధానిని తరలించడం అనేది ఇప్పుడు అసాధ్యమైన ప్రక్రియగా మారింది.రాజధాని విషయంలో వైసీపీ అనుసరిస్తున్న దోబూచులాట ఆ పార్టీ క్యాడర్‌ను కూడా గందరగోళానికి గురిచేస్తోంది. ఒకవైపు అమరావతికి తాము వ్యతిరేకం కాదని చెబుతూనే, మరోవైపు పార్లమెంట్‌లో బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేయడం ద్వారా తమ ద్వంద్వ వైఖరిని బయటపెట్టుకున్నారు. ఈ సమయంలో అమరావతికి సంపూర్ణ మద్దతు ప్రకటించి, కేవలం అక్కడ జరుగుతున్నట్లుగా తాము భావిస్తున్న అవినీతి పై మాత్రమే పోరాటం చేసి ఉంటే వైసీపీకి రాజకీయంగా మైలేజీ దక్కేది. కానీ, ఇప్పుడు మావిగన్ వంటి కొత్త పేర్లతో గందరగోళం సృష్టించడం వల్ల ప్రజల్లో ఆ పార్టీ విశ్వసనీయత మరింత దెబ్బతినే ప్రమాదం ఉంది.అమరావతిని స్మశానం అని, గ్రాఫిక్స్ అని ఎద్దేవా చేసిన నేతలే, ఇప్పుడు రాజధాని హోదా కల్పించడాన్ని తప్పుపడుతున్నారు. సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు వంటి వారు అన్నీ అమరావతికే చేస్తే మేము అడుక్కుతినాలా? అని చేస్తున్న వ్యాఖ్యలు ప్రాంతీయ విద్వేషాలను రేకెత్తించేలా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలను కట్టడి చేయకుండా, జగన్ కూడా అదే బాటలో ప్రయాణించడం ఆయన రాజకీయ భవిష్యత్తుకే ముప్పు తెచ్చేలా ఉంది. అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే ముద్ర ఇప్పటికే పడటంతో, మావిగన్ ప్రతిపాదన ఆ ముద్రను మరింత బలపరుస్తోంది. రాజకీయాల్లో టైమింగ్ చాలా ముఖ్యం. కేంద్రం అమరావతికి నిధులు ఇవ్వడమే కాకుండా చట్టబద్ధత కూడా కల్పిస్తున్నప్పుడు, దానికి క్రెడిట్ రాకుండా చూడటం లేదా ఆ క్రెడిట్‌లో భాగస్వామ్యం కావడం విజ్ఞత అనిపించుకుంటుంది. కానీ వైసీపీ వ్యూహకర్తలు జగన్ చేత చట్టాన్ని సవరించలేరా అనే వ్యాఖ్యలు చేయించడం ద్వారా తాము అభివృద్ధి నిరోధకులమనే సంకేతాలు పంపారు. పోతరాజు తనను తాను కొట్టుకున్నట్లుగా, కేవలం పంతం కోసమే రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడుతున్నామనే అభిప్రాయం ప్రజల్లో కలిగేలా ఈ మావిగన్ రాజకీయం సాగుతోందన్న విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్ధాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!



ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్ళ,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడిపొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్ధకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?



ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఎబా) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్ ! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7-14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబే గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా-కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.




# స్పోర్ట్స్ న్యూస్

## ఐపీఎల్ 2026: సన్ రైజర్స్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైన కేకేఆర్!




ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈడెన్ గార్డెన్ వేదికగా ఈ రెండు జట్లు తలపడనున్నాయి. ఈ సీజన్‌లో రెండు జట్లు తమ తొలి మ్యాచ్‌ను ఓటమితో ఆరంభించాయి. ఆర్సీబీపై ఎస్ఆర్‌హెచ్, ముంబై పై కేకేఆర్ ఓటమి పాలయ్యాయి. అయితే ఈ మ్యాచ్‌లో గెలిచి.. ఐపీఎల్ 2026 సీజన్‌లో బోణీ కొట్టాలని ఇరు జట్లు కసితో ఉన్నాయి. చివరిసారిగా గతేడాది ఢిల్లీ వేదికగా ఈ రెండు జట్లు తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ ఘన విజయం సాధించింది. దీంతో నాటి ఓటమికి ప్రతీకారం తీర్చుకునేందుకు కేకేఆర్ సిద్ధం కాగా.. నాటి సీన్ రిపీట్ చేయాలనే కసితో ఎస్ఆర్‌హెచ్ ఉంది.ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్‌కు మంచి రికార్డు ఉంటే.. ఎస్ఆర్‌హెచ్‌కు మాత్రం చెత్త రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఈ వేదికపై కేకేఆర్ మొత్తం 63 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 35 గెలిచి 27 ఓడిపోయింది. ఒక మ్యాచ్ ఫలితం తేల్లేదు. ఇదే స్టేడియంలో ఎస్ఆర్‌హెచ్ మొత్తం 10 మ్యాచ్‌లు ఆడి, కేవలం 3 మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. అలానే ఐపీఎల్‌లో ఇరుజట్లు ముఖాముఖిగా 30 మ్యాచుల్లో తలపడ్డాయి. 19-10 తేడాతో కేకేఆర్ ఆధిక్యంలో ఉంది. ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. చివరిసారిగా గతేడాది ఈ రెండు జట్లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో తలపడ్డాయి.ఆ మ్యాచ్‌లో రెండు జట్లు కలిపి ఏకంగా 31 సిక్సర్లు బాదగా, మొత్తం 446 పరుగులు నమోదయ్యాయి. ఆ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో ఏకంగా 278 పరుగులు చేయగా.. కేకేఆర్ 168 పరుగులకే పరిమితమైంది. దీంతో హైదరాబాద్ ఏకంగా 110 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇక ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన చివరి ఐపీఎల్ మ్యాచ్, ఐపీఎల్ 2025లో భాగంగా 2025 మే 7న కోల్‌కతా నైట్ రైడర్స్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరిగింది. మ్యాచ్‌లో కేకేఆర్‌పై సీఎస్కే 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఇక పిచ్ రిపోర్ట్ విషయానికి వస్తే.. ఇది బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. కాబట్టి ఇక్కడ భారీ స్కోర్లు నమోదు కావడం ఖాయం. అలానే బౌలర్లకు పిచ్ సహకరిస్తుందని క్రీడా నిపుణులు చెబుతున్నారు. వేసవి కావడంతో మంచు ప్రభావం చాలా తక్కువ. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకుని అవకాశం ఉంది.

## మళ్లీ కేఎల్ రాహుల్ చీ సంజీవ్ గోయెంకా






లక్నో సూపర్ జెయింట్స్(ఒూఉ) ఓనర్ సంజీవ్ గోయెంకా మరోసారి వార్తల్లో నిలిచారు. తొలి మ్యాచ్‌లోనే తన జట్టు ఓటమిని తట్టుకోలేకపోయిన సంజీవ్ గోయెంకా కెప్టెన్ రిషభ్ పంత్‌కు తనదైన శైలిలో గట్టిగా క్లాస్ పీకారు. పక్కనే ఉన్న హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్‌ను కూడా అర్సుకున్నారు.సంజీవ్ గోయెంకా వ్యవహర శైలి నచ్చని కేఎల్ రాహుల్.. ఆ జట్టును వదిలేసి ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్లిపోయాడు. తాజా మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ 6 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలోనే ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ ఔటైన సందర్భంలో సంజీవ్ గోయెంకా సంతోషానికి హద్దే లేకుండా పోయింది. మహమ్మద్ షమీ వేసిన ఇన్నింగ్స్ ఫస్ట్ ఓవర్ తొలి బంతికే కేఎల్ రాహుల్(0) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ 18.4 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. మిచెల్ మార్ష్(28 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 35), అబ్దుల్ సమద్(25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలవగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో లుంగి ఎంగిడితో పాటు నటరాజన్ మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్‌కు ఒక వికెట్ దక్కింది.అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 17.1 ఓవర్లలో 4 వికెట్లకు 145 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ(47 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 70 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్(32 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 39 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్‌తో ఢిల్లీ విజయలాంఛనాన్ని పూర్తి చేశారు. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ 2 వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, మోహ్‌సిన్ నఖ్వీ తలో వికెట్ తీసారు.

## టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ ఖాయం: పాక్ క్రికెటర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్లో తన సంచలన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షిస్తున్న భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ యువ కెరటం ఆటతీరుకు పాకిస్థాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ ఫిదా అయిపోయాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే వైభవ్ సూర్యవంశీ భారత జట్టులోకి ఎంట్రీ ఇస్తాడంటూ కమ్రాన్ అక్మల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు.సీఎస్కేతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఆడిన ఇన్నింగ్స్ క్రికెట్ ప్రపంచానికి షాక్ ఇచ్చింది. కేవలం 15 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసిన ఈ కుర్రాడు.. మొత్తంగా 17 బంతుల్లో 52 పరుగులు చేసి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇందులో 5 సిక్సర్లు, 4 ఫోర్లు ఉన్నాయి. యశస్వి జైస్వాల్‌తో కలిసి 75 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పి.. 128 పరుగుల లక్ష్యాన్ని 12.1 ఓవర్లలోనే పూర్తి చేయడంలో వైభవ్ సూర్యవంశీ ప్రధాన పాత్ర పోషించాడు.ఓ యూట్యూబ్ షోలో మాట్లాడిన కమ్రాన్ అక్మల్.. వైభవ్ సూర్యవంశీ టాలెంట్ గురించి ప్రశంసలు కురిపించాడు. "కేవలం 8 ఐపీఎల్ మ్యాచ్‌ల్లోనే వైభవ్ సూర్యవంశీ ఎన్నో రికార్డులు సృష్టించాడు. అందులో ఓ సెంచరీ కూడా ఉంది. ఈ ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ ఆడే అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ల్లో వైభవ్ సూర్యవంశీకి ఖచ్చితంగా అవకాశం దక్కుతుంది" అని కమ్రాన్ అక్మల్ అన్నాడు. ఇంత చిన్నవయసులో వైభవ్‌కు ఉన్న గేమ్ అవేర్‌నెస్.. ప్రతి బంతిని ఎదుర్కొనే తీరు అద్భుతమని ఆయన ప్రశంసించాడు.ఐపీఎల్‌కు ముందే వైభవ్ సూర్యవంశీ పేరు మారుమోగిపోయింది. 2026 ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో 175 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ ఆడి భారత్‌కు విజయాన్ని అందించాడు. ఆ మెరుపులే అతడిని రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి చేర్చాయి. ఇప్పుడు ఐపీఎల్‌లో కూడా అదే ఫామ్‌ను కొనసాగిస్తూ టీమిండియా తలుపు తడుతున్నాడు.వైభవ్ సూర్యవంశీ జట్టులోకి రావాలని మాజీ క్రికెటర్లు మహ్మద్ కైఫ్, పీయూష్ చావ్లా వంటి వారు మద్దతు తెలుపుతుండగా.. అంబటి రాయుడు వంటి వారు మాత్రం కొంచెం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. చిన్న వయస్సులోనే వైభవ్ సూర్యవంశీపై అంతర్జాతీయ క్రికెట్ ఒత్తిడి పెంచవద్దని వారు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతానికి భారత క్రికెట్లో స్టార్‌గా ఎదగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ తర్వాత వైభవ్ సూర్యవంశీకి టీమిండియా జెర్సీ దక్కుతుందో లేదో చూడాలి.





## ఐపీఎల్ 2026లో ఒక్కో మ్యాచ్ ఆడిన అన్ని జట్లు..

### అగ్రస్థానంలో ఉన్న టీం ఏది, చివర్లో ఉన్న జట్టేది



మార్చి 28 నుంచి ప్రారంభమైన ఐపీఎల్ 2026 సీజన్ ఆసక్తికరంగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. మొత్తం 10 జట్లు తలో మ్యాచ్ ఆడి తమ ప్రస్థానాన్ని ప్రారంభించాయి. ఈ సీజన్‌ను రాజస్థాన్, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, పంజాబ్ జట్లు విజయాలతో ఆరంభించగా, గుజరాత్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్, చెన్నై జట్లు ఓటములతో టోర్నీని మొదలుపెట్టాయి. గెలిచిన ప్రతి జట్టుకు రెండు పాయింట్లు వచ్చినప్పటికీ, నెట్ రన్‌రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో స్థానాలు మారాయి. చెన్నైపై భారీ విజయాన్ని సాధించిన రాజస్థాన్ జట్టు ప్రస్తుతం అగ్రస్థానంలో నిలిచింది. ఆ జట్టు నెట్ రన్‌రేట్ +4.171గా ఉండటం విశేషం. రెండో స్థానంలో బెంగళూరు జట్టు +2.907 నెట్ రన్‌రేట్‌తో ఉంది. మూడో స్థానంలో ఢిల్లీ +1.397 నెట్ రన్‌రేట్‌తో కొనసాగుతోంది.నాలుగో స్థానంలో ముంబై జట్టు +0.687 నెట్ రన్‌రేట్‌తో ఉండగా, ఐదో స్థానంలో పంజాబ్ జట్టు +0.509 నెట్ రన్‌రేట్‌తో నిలిచింది. ఇక మిగిలిన జట్లలో గుజరాత్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్, చెన్నై జట్లు వరుసగా ఆరు నుంచి పది స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇంకా లీగ్ దశలో ప్రతి జట్టు మరో 13 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. లీగ్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫయర్-1లో తలపడతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది.మూడో, నాలుగో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడతాయి. ఇందులో ఓడిన జట్టు టోర్నీ నుంచి తప్పుకుంటుంది. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో క్వాలిఫయర్-2లో పోటీ పడుతుంది. ఆ మ్యాచ్ విజేత ఫైనల్‌లోకి చేరుతుంది. ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచే ఉత్కంఠభరితంగా సాగుతోంది. రాబోయే మ్యాచ్‌లతో పాయింట్ల పట్టికలో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఒకప్పుడు వరుసగా ట్రోఫీలు సాధించిన చెన్నై జట్టు ఈ సారి కూడా చెత్త ప్రదర్శన కనబరుస్తుండడం ఫ్యాన్స్‌ని ఎంతగానో కలవరపరుస్తుంది.

## అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సౌతాఫ్రికా ప్లేయర్




స్పోర్ట్స్ డెస్క్: సౌతాఫ్రికా క్రికెట్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ రాస్సీ వాన్ డెర్ డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే డొమాస్టిక్ క్రికెట్‌లో మాత్రం 'లయన్స్' జట్టు తరపున మాత్రం ఆడడం కొనసాగిస్తానని స్పష్టం చేశాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ సోషల్ మీడియా వేదికగా తన నిర్ణయాన్ని వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఓ సందేశాన్ని పోస్ట్ చేశాడు.'దక్షిణాఫ్రికా క్రికెట్‌కు అత్యున్నత స్థాయిలో ప్రాతినిధ్యం వహించినందుకు గర్వంగా భావిస్తున్నాను. ప్రోటీస్ జెర్సీ ధరించిన ప్రతిసారీ ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతోంది. ప్రగాఢమైన కృతజ్ఞతా భావంతో నేను అంతర్జాతీయ క్రికెట్ నుంచి నా విరమణను ప్రకటిస్తున్నాను. అయితే ప్రోటీస్ క్రికెట్‌కు నా సేవలను అందించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటాను. నా అంతర్జాతీయ కెరీర్ ముగిసినప్పటికీ, నేను దేశీయ జట్టు అయిన లయన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూనే, కోచింగ్‌లోకి మారుతాను. ఇప్పటి వరకు నా క్రికెట్ ప్రయాణంలో మద్దతుగా నిలిచిన సౌతాఫ్రికా క్రికెట్ బోర్డుకు, నా సహచరులకు, అభిమానులందరికి కృతజ్ఞతలు' అని వాన్ డెర్ డస్సెన్ పేర్కొన్నాడు.2018 అక్టోబర్ 9న డస్సెన్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఎంట్రీ ఇచ్చాడు. సౌతాఫ్రికా తరఫున 71 వన్డేలు, 18 టెస్టులు, 57 టీ20ల్లో ఆడాడు. ముఖ్యంగా వన్డేల్లో ప్రోటీస్‌కు కీలక ప్లేయర్‌గా నిలిచాడు. 2019 జనవరి 19న వన్డే క్రికెట్ లోకి తొలిసారి అడుగుపెట్టాడు. అరంగేట్రంలోనే 90కి పైగా స్కోరు నమోదు చేసిన ఐదవ బ్యాటర్‌గా డస్సెన్ నిలిచాడు. అతడి పేరిట 6 వన్డే సెంచరీలు ఉన్నాయి. 2023, 2019 ప్రపంచకప్‌లలో సౌతాఫ్రికాకు అతడు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. మొత్తంగా డస్సెన్ అంతర్జాతీయ క్రికెట్‌లో 4968 పరుగులు చేశాడు.

## షమీ సంచలనం.. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఏకైక బౌలర్

స్పోర్ట్స్ డెస్క్: టీమిండియా ప్లేయర్ మహమ్మద్ షమీ ఐపీఎల్(ఎఖఒ 2026)లో సంచలనం సృష్టించాడు. తొలి బంతికే 5 సార్లు వికెట్ తీసిన ఏకైక బౌలర్‌గా రికార్డ్ క్రియేట్ చేశాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఈ అరుదైన ఘనత అందుకున్న ఏకైక బౌలర్‌గా షమీ నిలిచాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఎకానా స్టేడియంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో లఖ్‌నవూ ఓటమి పాలైంది.ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ తరుపున ఆడుతూ తొలి బంతికే కేఎల్ రాహుల్ వికెట్ తీసిన షమీ( ఈ ఘనత సాధించాడు. ఢిల్లీ ఇన్నింగ్స్ తొలి బంతికే కేఎల్ రాహుల్‌ను షమీ పెవిలియన్‌కు పంపాడు. షమీ ఇన్నింగ్స్ తొలి బంతికే వికెట్ తీయడం ఇది ఐదోసారి. గతంలో ఏడుగురు బౌలర్లు తలో మూడు సార్లు ఈ ఘనతను సాధించారు. కాగా గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించిన షమీని లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ట్రేడ్ చేసుకున్న సంగతి తెలిసిందే. నిన్న జరిగిన లఖ్‌నవూ తొలి మ్యాచ్‌లో షమీ తన మార్క్‌ను చూపించాడు. నాలుగు ఓవర్ల కోటాలో 28 పరుగులిచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. షమీ 2013లో ఐపీఎల్‌లో అరంగ్రేటం చేశాడు. ఇప్పటి వరకు అతడు 121 మ్యాచ్‌లు ఆడి... 8.62 ఎకానమీతో 134 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు సార్లు నాలుగు వికెట్ల ప్రదర్శన ఉంది.ఇక మ్యాచ్ విషయానికి వస్తే..తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్18.4 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. అనంతరం 142 పరుగుల లక్ష్యాన్ని 17.1 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఛేదించింది. సమీర్ రిజ్వీ (70 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ (39 నాటౌట్)లు ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించారు. లఖ్ నవూ బౌలర్లలో ప్రిన్సీ యాదవ్ రెండు, మహ్మద్ షమీ, మోసిన్ ఖాన్‌లు చెరో వికెట్ సాధించారు.





# సినిమా



## ఒక్క సినిమా కోసం ఏడాది ఇవ్వలేను.. టోవినో కీలక వ్యాఖ్యలు



మలయాళ స్టార్ హీరో టోవినో థామస్.. యంగ్ టైగర్ ఎన్టీఆర్- స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు అధికారికంగా వెల్లడించారు. గత కొంతకాలంగా ఆ సినిమాలో పవర్ ఫుల్ విలన్ పాత్రలో టోవినో కనిపిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే ఆ వార్తలకు స్వయంగా ఆయన ఫుల్ స్టాప్ పెట్టారు. హైదరాబాద్ లో తన తాజా మలయాళ చిత్రం పల్లిచట్టంబి ప్రమోషన్స్ లో పాల్గొన్న టోవినో థామస్.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ సినిమాపై వస్తున్న వార్తల గురించి ప్రశ్నించగా, తాను ఆ ప్రాజెక్టులో నటించడం లేదని స్పష్టం చేశారు. డేట్స్ మేనేజ్మెంట్ సమస్యల కారణంగా ఆ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. “తెలుగు సినిమాల్లో నటించాలనే ఆసక్తి నాకు ఎప్పటి నుంచో ఉంది. కానీ మాలీవుడ్ వర్క్ ప్రాసెస్, టాలీవుడ్ మేకింగ్ స్టైల్ మధ్య చాలా తేడా ఉంటుంది. మేం సాధారణంగా తక్కువ సమయంలో ఒక సినిమా పూర్తిచేస్తాం. కానీ తెలుగులో పెద్ద సినిమాలు కంప్లీట్ కావడానికి చాలా కాలం పడుతుంది” అని టోవినో థామస్ వివరించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. “నేను ఒకేసారి రెండు మూడు సినిమాల్లో నటించను. ఒక ప్రాజెక్టుకు పూర్తి సమయం కేటాయించడం నాకు ఇష్టం. మలయాళంలో ఒకే షెడ్యూల్ లో సినిమాలు పూర్తవుతాయి. కానీ తెలుగులో ఒక సినిమా కోసం దాదాపు ఏడాది సమయం కేటాయించాల్సి వస్తుంది. నేను గరిష్టంగా మూడు నెలలు ఇవ్వగలను. అంతకంటే ఎక్కువ కాలం ఒకే ప్రాజెక్ట్ కు కేటాయిస్తే, ఇప్పటికే కమిట్ అయిన ఇతర సినిమాలపై ప్రభావం పడుతుంది” అని అన్నారు. ప్రస్తుతం తన చేతిలో నాలుగైదు మలయాళ చిత్రాలు ఉన్నాయని, వాటిని వదిలి ఒక విలన్ పాత్ర కోసం ఎక్కువ కాలం కేటాయించడం రిస్క్ గా భావించానని టోవినో స్పష్టం చేశారు. అందుకే డేట్స్ సెట్ కాకపోవడంతో ఆ భారీ ప్రాజెక్ట్ ను వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. చేయకూడదనే కాదు.. కానీ ప్రాక్టికల్ గా సాధ్యపడలేదని అని ఆయన తన నిర్ణయానికి గల కారణాన్ని వెల్లడించారు. ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఆ చిత్రం హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోంది. ప్రశాంత్ నీల్ మార్క్ స్టైలిష్ యాక్షన్ సన్నివేశాలు ఆ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు భావిస్తున్నారు. టోవినో తప్పుకోవడంతో.. ఆయన కోసం అనుకున్న పవర్ ఫుల్ పాత్రకు మరో నటుడిని మూవీ టీమ్ తీసుకుందని సమాచారం. దీంతో ఆ రోల్ లో ఎవరు కనిపిస్తారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మరింత పెరిగింది.

## క్రేజీ సినిమాలపై ఉస్తాద్ భగత్‌సింగ్ ఎఫెక్ట్!



ఒక్కరి కోసం తీసుకునే నిర్ణయాలు ఎంతో మందిని ఎఫెక్ట్ చేస్తాయంటారు. అది ‘ఉస్తాద్ భగత్‌సింగ్‘ విషయంలో అక్షరాలా నిజమైందా? అంటే నిజమైందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. వివరాల్లోకి వెళితే..పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఐదేళ్ల క్రితం అంగీకరించిన మూవీ ‘ఉస్తాద్ భగత్ సింగ్‘. 2021లో ‘భవదీయుడు భగత్‌సింగ్‘ పేరుతో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. కొత్త కథ, పవన్‌ని దృష్టిలో పెట్టుకుని హరీష్ శంకర్ ప్రత్యకంగా రాసుకున్న కథతో చేయాలనుకున్నారు. ఆ తరువాత స్టోరీ మారింది..టైటిల్ కూడా ‘భవదీయుడు భగత్‌సింగ్‘ కాస్తా ‘ఉస్తాద్ భగత్‌సింగ్‘గా మారింది. ఒటలవతీబితిబవఎవనిబి 2022 డిసెంబర్‌లో దీన్ని స్టార్ట్ చేశారు. పవన్ కల్యాణ్ ఏపీ రాజకీయాల్లో బిజీగా ఉన్న కారణంగా ఆయన డేట్స్ వీలుని బట్టి షూటింగ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా సినిమాని పూర్తి చేసి 2026 మార్చి 26న రిలీజ్ చేయాలని డేట్ ఫిక్స్ చేశారు. రామ్ చరణ్ ‘పెద్ది‘ రిలీజ్ డేట్ మార్చి 27. బాబాయ్ సినిమా వస్తుండటంతో అబ్బాయ్ ‘పెద్ది‘ రిలీజ్‌ని టీమ్ ఏప్రిల్ 30కి మార్చేసింది. ఇక్కడే అసలు కథంతా మొదలైంది.

‘ఉస్తాద్ భగత్‌సింగ్‘, పెద్ది రిలీజ్ అయిపోతే సాఫీగా తమ తమ సినిమాలని వరుసగా థియేటర్లలోకి తీసుకురావచ్చని చిన్న సినిమాలు, టైర్ టు హీరోల సినిమాలు ప్లాన్ చేసుకున్నాయి. ‘ఉస్తాద్ భగత్‌సింగ్‘ సడన్ ఎంట్రీతో వీటీ ప్లాన్ మొత్తం మారి తలకిందులైపోయింది. ‘పెద్ది‘ రిలీజ్‌ని బట్టి థియేటర్లలోకి తమ సినిమాలని కూడా తీసుకొచ్చేయాలని అఖిల్ ‘లెనిల్‘, నిఖిల్ స్వయంభు, నాగచైతన్య వృషకర్మ, వరుణ్ తేజ్ ‘కొరియన్ కనకరాజు‘, సాయి ధరమ్ తేజ్ ‘సంబరాల ఏటిగట్టు‘ వంటి టైర్ 2 హీరోల సినిమాలతో పాటు చిన్న సినిమాలు కూడా గట్టిగానే ప్లాన్ చేసుకున్నాయి. ప్రమోషన్స్‌ని కూడా పక్కా ప్రణాళికతో సిద్ధం చేసుకున్నాయి. అయితే వాటన్నింటి ప్లానింగ్‌కు ‘ఉస్తాద్ భగత్‌సింగ్‘ భారీ ఎఫెక్ట్ ఇచ్చిందని చెబుతున్నారు. టోవినో కీలక వ్యాఖ్యలు అంతే కాకుండా ‘ధురంధర్ 2‘ కూడా తీవ్ర ప్రభావాన్ని చూపించిందని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. సమ్మర్ బరిలో నిలవాలని చాలా మంది హీరోలు తమ సినిమాలని సిద్ధం చేసుకుని రిలీజ్‌కు రెడీ అయిపోయారు. కానీ వారి ప్లానింగ్‌కు భారీ షాక్ ఇచ్చాయి ఉస్తాద్ భగత్‌సింగ్, ధురంధర్ 2. ఈ రెండు సినిమాల కారణంగా తెలుగులో టైర్ 2 హీరోల నుంచి చిన్న సినిమాల వరకు రిలీజ్‌లని వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. మార్చి 26న రావాలనుకున్న రామ్ చరణ్ ‘పెద్ది‘ ఏప్రిల్ 30కి వెళ్లిపోయిందిఇప్పుడు అది కూడా కాదని, రిలీజ్ జూన్‌కు మారిందనే వార్తలు షికారు చేస్తున్నాయి. దీంతో ప్రతి సినిమా రిలీజ్ డేట్ మారిపోయి పరిస్థితి అస్థవ్యస్థంగా మారిందని, ఒక్క సినిమా ఎన్నో సినిమాల భవితవ్యాన్ని మార్చేసిందని పలువరు టాలీవుడ్ వర్గాలు వాపోతున్నారు. ‘పెద్ది‘ అనుకున్నట్టుగా ఏప్రిల్ 30నే వచ్చేస్తే ఓకే లేదా చివరి నిమిషంలో రిలీజ్ డేట్‌ని జూన్‌కి మార్చేశాం అంటే మిగతా సినిమాల పరిస్థితి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని, మేకర్స్ ఈ విషయంలో క్లారిటీని ఇచ్చి ‘పెద్ది‘ ఏప్రిల్ 30నే వచ్చేస్తుందని ప్రకటించాలని, అలా చేస్తేనే మిగతా సినిమాల రిలీజ్‌లకు ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

## బన్నీ బర్త్ డే ట్రీట్.. ప్లాన్ ఎలా ఉందంటే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్ డే (ఏప్రిల్ 8) అభిమానులకు ఒక పండుగలాంటిది. ఆ రోజు ఆయన నటిస్తున్న సినిమాల నుంచి ఏదో ఒక భారీ అప్డేట్ వస్తుందనే ఆశతో ఫ్యాన్స్ ఎదురుచూస్తుంటారు. ముఖ్యంగా టీజర్, గ్లింప్స్ వంటి విజువల్ ట్రీట్స్ కోసం భారీ ఎక్స్పెక్టేషన్స్ కనిపిస్తుంటాయి. అయితే ఈసారి మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో వీడియో అప్డేట్ ఉండకపోవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బన్నీ, ప్రముఖ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ జోనర్ లో భారీ సినిమా చేస్తున్నారు. ఆ చిత్రం బన్నీ కెరీర్ లో అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ గా అంత భావిస్తున్నారు. ఆ సినిమా నుంచి బన్నీ బర్త్ డే సందర్భంగా గ్లింప్స్ లేదా టీజర్ విడుదల అవుతుందని అభిమానులు ఆశించినప్పటికీ, ఆ అంచనాలకు బ్రేక్ పడినట్టే కనిపిస్తోంది. తాజాగా ప్రముఖ నిర్మాత బన్నీ వాసు ఆ విషయంపై క్లారిటీ ఇచ్చారు.



“నాకు తెలిసినంత వరకు బన్నీ పుట్టినరోజున ఎలాంటి వీడియో కంటెంట్ విడుదల చేసే ఆలోచన చిత్ర యూనిట్ కు లేదు. ఈసారి టైటిల్ అనౌన్స్మెంట్ తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల అవుతుంది” అని వెల్లడించారు. స్పెషల్ మూవీ కనుక స్పెషల్ ప్లాన్ తో మూవీ టీమ్ ఉందని, అందుకే విజువల్ ట్రీట్ ఇప్పుడు లేదని చెప్పారు. అయితే ఆ సినిమా బన్నీ కెరీర్ లో చాలా స్పెషల్ కావడంతో మేకర్స్ జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నారు. మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్న ఆ ప్రాజెక్ట్ కు సంబంధించిన విజువల్స్ ను ఇప్పుడే బయటకు తీసుకురావడం వల్ల సినిమాపై ఉన్న ఆసక్తి తగ్గిపోవచ్చని వారు భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ముందుగా టైటిల్, పోస్టర్ తోనే హైప్ క్రియేట్ చేయాలని నిర్ణయించుకున్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో వీడియో అప్డేట్ కోసం ఎదురుచూసిన అభిమానులకు కొంత నిరాశ కలిగినా, టైటిల్ అనౌన్స్మెంట్, స్పెషల్ పోస్టర్ పై ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ విషయం వైరల్ అవుతోంది. బన్నీ బర్త్ డే సందర్భంగా వచ్చే పోస్టర్ ఎలా ఉండబోతుందో అనే చర్చలు అభిమానుల్లో మొదలయ్యాయి. ఏదేమైనా బన్నీ బర్త్ డే నాడు స్టైలిష్ సర్ప్రైజ్ మాత్రం ఖాయం అయ్యింది. ఇక సినిమాలో హీరోయిన్ గా దీపిక పదుకొనె నటిస్తున్నారు. జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక వంటి పలువురు హీరోయిన్లు ప్రాజెక్ట్ లో భాగమవుతున్నారనే ప్రచారం సాగుతోంది.



## ఓయ్ హీరోయిన్ ను తలపిస్తున్న లేడీ డైరెక్టర్.. ఆమె ఎవరు?

కాలం మారుతున్న కొద్దీ ప్రేక్షకుడిలో అభిరుచి మారిపోతోంది.అందుకు తగ్గట్టుగానే అటు హీరోలు మాత్రమే కాదు హీరోయిన్లు కూడా తమ రూటు మార్చుకొని తమ ప్రతిభతో వివిధ రంగాలలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ అంటే కేవలం గ్లామర్ పాత్రలకే అనే రోజులు ఎప్పుడో పోయాయి. కొంతమంది స్టార్ హీరోయిన్లు కూడా దర్శకత్వం వైపు అడుగులు వేస్తుంటే మరికొంతమంది ఇండస్ట్రీలోకి రావడమే దర్శకులుగా అవతారం ఎత్తుతున్నారు. అలా స్టార్ట్..కెమెరా.. యాక్షన్ అంటూ మెగా ఫోన్ పట్టుకొని కెప్టెన్ ఆఫ్ ద సినిమా బాధ్యతలను స్వీకరించి లేడీ డైరెక్టర్స్ గా తమ టాలెంటును ప్రూవ్ చేసుకోవడానికి సిద్ధం అయిపోతున్నారు. అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో ఇప్పటికే సుధా కొంగర, గీతు మోహన్ దాస్, నందిని రెడ్డి, నీరజ కోన లాంటి లేడీ దర్శకులు చిత్ర పరిశ్రమలో తమ అద్భుతమైన దర్శకత్వ మెలకువలతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. అలాంటి వారిలో ఇప్పుడు అందరి దృష్టిని ఆకట్టుకున్న మరో లేడీ డైరెక్టర్ మానస శర్మ. ప్రస్తుతం నిహారిక నిర్మాణంలో మానసా శర్మ దర్శకురాలిగా చేస్తున్న చిత్రం రాకాస. హారర్ , కామెడీ ఫాంటసీతో ప్రేక్షకుల ముందుకు ఏప్రిల్ మూడవ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది .ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి రాకాస సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎల్లో కలర్ చుడీదార్ ధరించి కళ్ళకు గ్లాసెస్ పెట్టుకొని చాలా అమాయకంగా అందరి దృష్టిని ఆకట్టుకుంది డైరెక్టర్ మానస శర్మ. అందం , అభినయం, అమాయకత్వంతో పాటు చురుకైన మాట తీరుతో అందరిని ఆకట్టుకుంది. తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న ఈ అమ్మాయిని చూసి ప్రతి ఒక్కరు ఓయ్ సినిమా హీరోయిన్ షామ్లీలా ఉంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓయ్ సినిమా హీరోయిన్ షామ్లీల ఉన్న మానస శర్మ బ్యాక్ గ్రౌండ్ ఏంటి? ఇంతకుముందు ఏం చేసింది ? ఎక్కడి నుంచి వచ్చింది? అనే విషయాలు సోషల్ మీడియాలో





వైరల్ గా మారుతున్నాయి. మానస శర్మ శ్రీకాకుళం జిల్లా నుంచి ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది . మొదట రచయిత్రిగా తన కెరియర్ను ప్రారంభించింది మానస శర్మ. అలా తొలిసారి షార్ట్ ఫిలిమ్స్ కి రచయితగా పనిచేసేది. ఆ తర్వాత 2024 సెప్టెంబర్ 12న సోనీ లీవ్ లో స్ట్రీమింగ్ కి అందుబాటులోకి వచ్చిన బెంచ్ లైఫ్ అనే వెబ్ సిరీస్ ద్వారా దర్శకురాలిగా, రచయితగా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఇక్కడ విశేషం ఏమిటంటే ఈ సిరీస్ కి కూడా నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించడం గమనార్హం. అందం, అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న మానస శర్మ ఇప్పుడు రాకాస చిత్రంతో ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తుందా అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఏదిఏమైనా సింపుల్ స్టైల్ తో షామ్లీలా ఉంది

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**